మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 11-01-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 108 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కోల్‌కతాలో ప్రధాని రెండ్రోజుల అధికార పర్యటన

### కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ 150వ వార్షికోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 11, 12 తేదీల్లో కోల్‌కతాలో అధికార పర్యటన జరుపనున్నారు. కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ 150వ వార్షికోత్సవాల్లో మోదీ పాల్గొంటారు. మోదీ పర్యటన షెడ్యూల్ ప్రకారం, కోల్‌కతాలోని వారసత్వ భవంతులైన ఓల్డ్ కరెన్సీ బిల్డింగ్, బెల్వెదెరె హౌస్, మెట్‌కాఫె హౌస్, విక్టోరియా మెమోరియల్ హాలును ఆయన జాతికి అంకితం చేస్తారు.

ఈ నాలుగు భవంతులను ఇటీవల సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పునరుద్ధరించింది. కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ ఉత్సవాలలోనూ మోదీ పాల్గొంటారు. పోర్ట్ ట్రస్టులో పదవీ విరమణ చేసిన, ప్రస్తుత ఉద్యోగుల పెన్షన్ ఫండ్ తుది ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రూ.501 కోట్ల చెక్కును ప్రధాని ఈ సందర్భంగా అందజేస్తారు. అలాగే, కౌషల్ వికాస్ కేంద్రం, ప్రీతిలత ఛాత్రి ఆవాస్‌ను ప్రధాని ప్రారంభిస్తారు.

## 13న హై పవర్ కమిటీ భేటీ

విజయవాడ: రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిపై జీఎన్ రావు కమిటీ సిఫార్సులు, బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ (బీసీజీ) నివేదికపై అధ్యయనానికి ఏర్పాటైన హై పవర్ కమిటీ రెండో భేటీ ముగిసింది. పాలన వికేంద్రీకరణ, రాజధాని రైతుల ప్రయోజనాలతో పాటు పలు కీలక అంశాలపై కమిటీ చర్చించింది. సుమారు రెండున్నర గంటల పాటు ఈ సమావేశం కొనసాగింది. అలాగే ఈ నెల 13వ తేదీన కమిటీ మరోసారి సమావేశం కానుంది. సమావేశం అనంతరం మంత్రులు పేర్ని నాని, కన్నబాబు, మోపిదేవి వెంకటరమణ మీడియాతో మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు నాయుడు ప్రజలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.

**ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు.. మంత్రి పేర్ని నాని**

జీఎన్ రావు, బీసీజీ కమిటీల నివేదికపై క్షుణ్ణంగా చర్చించామన్నారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాలను కమిటీ పరిశీలిస్తోందని, తప్పకుండా రైతుల ప్రయోజనాలను కాపాడతామని తెలిపారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకృతం కాకూడదని అభిప్రాయపడ్డారు. [తరువాయి 2లో..

## విశాఖ రాజధాని

# ఉత్తరాంధ్ర ప్రజల హక్కు

- మూడు రాజ్యాలే ముద్దు .. బాబూ! పల్లెల్లో చిచ్చు వద్దు
- విశాఖలో నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు స్వాగతించారు
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం/కంచరపాలెం ; నీచ రాజకీయాల కోసం పచ్చని పల్లెల్లో చంద్రబాబు చిచ్చు పెడుతున్నారని, రైతులకు పూర్తిగా అండగా నిలబడేది వైఎస్సార్సీపీ ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని, చంద్రబాబు నీచ రాజకీయాల్లో ప్రజలు భాగస్వాములు కావద్దని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు పేర్కొన్నారు . ఈమేరకు వైసీపి ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కె.కె. రాజు ఆధ్వర్యంలో విశాఖకు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కావాలి అని కోరుతూ వైసీపి ఉత్తర నియోజక వర్గం కార్యాలయం నుండి ఆర్ .అండ్. బి కూడలి మీదుగా బిర్లా కూడలి, తాటిచెట్లపాలెం జాతీయ రహదారి మీదుగా శుక్రవారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లడుతూ విశాఖపట్నంలో కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో అసెంబ్లీ, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుపై తెలుగుదేశం పార్టీ విధానం ఏమిటో చెప్పాలన్నారు .

కేవలం 20 గ్రామాల ప్రజల కోసం, ఒక సామాజికవర్గం కోసం [తరువాయి 2లో..

## జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దండి

### కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుణ్ బరోక

విశాఖపట్నం: వచ్చే మార్చి 31 నాటికి మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుణ్ బరోక వెల్లడించారు. శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్‌లతో కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని బహిరంగ మల విసర్జన రహిత (ఒడిఎఫ్) రాష్ట్రంగా ప్రకటించారని, దేశంలో 550 జిల్లాల్లో ఓడిఎఫ్ ప్రకటించినట్లు వివరించారు. అందులో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలు ఉన్నాయని, క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు పూర్తి స్థాయిలో లేవని సర్వేలలో తేలిందని చెప్పారు. త్వరలో జరిగే 2021 జనాభా గణనలో జనాభాతో పాటు మరుగుదొడ్ల పరిస్థితి తనిఖీ మార్చి 31 నాటికి గ్యాప్ ఫిల్లింగ్ పూర్తి స్థాయిలో జరగాలన్నారు. 100 రోజుల ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ఏ ఒక్క ఇల్లు మరుగు దొడ్డి లేకుండా ఉండరాదని తెలిపారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25 వేల వరకు మరుగుదొడ్లు నిర్మించాలని ఉందని తెలుపగా, నిర్మించేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు కేంద్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి అరుణ్ బరోక చెప్పారు. మార్చి [తరువాయి 2లో..

## జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ డా. ఎన్. రమేష్ కుమార్
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం: జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ డా. ఎన్. రమేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్లతో ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని, [తరువాయి 2లో..

## ఏపీలో 13 జిల్లాల్లో ఏసీబీ దాడులు

### రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఏసీబీ సోదాలు

### భారీస్థాయిలో నగదు స్వాధీనం

అమరావతిః రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. పదమూడు జిల్లాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో భారీస్థాయిలో నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నాయి.

*విజయనగరం*: విజయనగరం [తరువాయి 2లో..

## ఈ నెల 18 న వేల్పు ల వీధి గౌరి పరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి .. ఈ నెల 18 న వేల్పు ల వీధి గౌరి పరమేశ్వ రు ల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మద్దాల కూర్మారావు అన్నారు. శుక్రవారం స్థానిక వేల్పు ల వీధి కల్యాణ మండపంలో ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 166 సంవత్సరాల చరిత్ర గల అమ్మవారి ఉత్సవాలు ప్రతీ ఏడు ఘనంగా జరిగాయని ఈ ఏడు కూడా ఘనంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చే శా మన్నారు. అద్భుతమైన లైటింగ్ ఏర్పాటు చేశామని మందు గుండు సీతారాం కుటుంబ సహకారం తో బాణ సంచా ఏర్పాటు చేశామని తెలిపారు.

అలాగే శనివారం భారీ సారె ఊరేగింపు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి జే ట్టి శ్రీనివాసరావు వాక డా ప్రసాద్, పి రమేష్, క ృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

అనకాపల్లి ..... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావలసిన బాధ్యత వాలంటీర్లపైనే ఉందని ఎంపీ డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శుక్రవారం వేల్పులవీధి సీతారామ కళ్యాణ మండపంలో వార్డువాలంటర్లీను ఉద్దేశించి ఎంపీ, ఎమ్మెల్యేలను మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. పట్టణంలో పదివేల మందికి, రూరల్ ప్రాంతంలో 22వేల మంది మహిళలకు అమ్మఒడి పథకం కింద లబ్ది చేకూరింద ని అన్నారు. అనంతరం ఆదరణ పథకంలో 122 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో జీవిఎంసీ కమీషనర్ శ్రీరామమూర్తి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జేసుదాసు గీతాలు

విశాఖపట్నం : ప్రఖ్యాత సినీ నేపథ్య గాయకులు కె.జె. జేసుదాసు 80వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్వర రాగ గంగా ప్రవాహమే శీర్షికన శ్రీ లలిత కళా స్వరాభిషేకం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వైశాఖి జల ఉద్యానవనంలో యు.మధు సూదనరావు మూడుగంటల పాటు జేసుదాసు గీతాలు ఆలపించారు. తెలవారదేమో స్వామి, పచ్చిని చిలుకలు తోడుంటే, ముద్దులతో ఓనమాలు, ఇదేలే తరతరాల చరితం, నీవు నాపక్కనుంటే హాయి, ఆ పూలరంగు నీ చీర చెంగు, అభినందన మందారమాల వంటి ప్రజాదరణ పొందిన గీతాలు ఆలపించి ప్రేక్షకుల రస హృదయాలను ఆకట్టుకున్నారు. మధుతో జాస్మిన్, సత్యశ్రీ, కీర్తిలు యుగళ గీతాలకు సహకరించారు. కీ బోర్డ్ తో సోమేశ్, తబలతో కరుణ ప్రసాద్, ప్యాడ్స్ తో బాబ్జి పాటకు తగ్గట్టు వాద్యాన్ని అందించారు. వ్యాఖ్యాతగా కె.జాస్మిన్ వ్యవహరించారు. తొలుత తపాలా శాఖా పూర్వ మాస్టార్ ఉప్పాడ సింహాద్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

కార్యక్రమంలో వివిధ కళా సంఘాల ప్రతినిధులు పట్టెం వెంకటేశ్వరరావు, చెన్నా తిరుమలరావు, ఏడీసీపీ ఖాన్ ఎస్.ఫణి స్వామి, వి.ఎన్.మూర్తి, రాక్ అప్పారావు, ఎస్.జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు విక్రయాలు ప్రారంభించిన కర్రి స్వామి

సింహాచలం : ది అడివివరం కో ఆపరేటివ్ బ్యాంక్(పరపతి సంఘం) లో సభ్యులకు మూలధనం 3722434/- రూ లకు గాను 20 %. డివిడెంట్ మరియు త్రిఫ్ట్ డిపాజిట్ 15265158/- రూ లకు 10%. వడ్డీ కలిపి సభ్యులకు డివి డెంట్ ను అందజేసే కార్యక్రమం కర్రి అప్పల స్వామి శుక్రవారం బ్యాంక్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ డివిడెంట్ కార్యక్రమం నేటినుంచి జనవరి 20 వ తేదీ వరకు బ్యాంక్ పై అంతస్థులో ప్రత్యేక కౌంటర్ ద్వారా అందిస్తామని స్వామి తెలిపారు అనంతరం సంఘ సభ్యులకు మరింతగా సేవలు అందించే దిశగా నిత్యావసర సరుకులను సంఘ సభ్యులకు మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకు మంచి నాణ్యత తో అందించే దిశగా సరుకులు అమ్మకాలను ప్రారంభించారు త్వరలో పూర్తి స్థాయిలో బ్యాంక్ పై అంతస్థులో విక్రయాలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ బంటు బిల్లి మహేష్ లోగీశ గణేష్ కొలుసు గురునాథ్ రావు కోరాడ ఈశ్వరరావు గునిశెట్టీ శ్రీనివాసరావు గేదెల కృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్ స్కూల్ మురళీనగర్ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నాము అందులో భాగంగా భోగి మంట వేయటం , కోలాటం ,హరిదాసు కీర్తనలు , గంగిరెద్దు విన్యాసాలు పల్లెటూరులోనే కాదు ఇక్కడ కూడా మనం జరుపుకోవచ్చు వారిని తెలియజేయడానికి బర్స్ పెన్ ప్రిన్సిపల్ తులసీ మేడమ్ టీచర్స్ అందరూ పాలు పంచుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొయ్యూరు. మండల కేంద్రంలో ది సహకార సొసైటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శుక్రవారం తహశీల్దార్ శ్రీధర్ ప్రారంభించారు. గతంలో రైతు పండించే పంట దళారుల చేతిలో మోసపోయామని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందని రైతులు తెలిపారు. అలాగే సొసైటీ ద్వారా పిండి, మందులు రైతులకు అందించాలని, సొసైటీ ద్వారా పెట్రోల్ బంక్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని రైతులు, సొసైటీ చైర్ పర్సన్ గజ్జయ్యదొర కు తెలిపారు.

జిల్లా అధికారులతో మాట్లాడి రైతులకు కావాల్సిన ఎరువులు, పిండి, వంటివి సోసైటీ ద్వారా అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, మాజీ చైర్ పర్సన్ వీర్రాజు, కర్రి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్శల్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం : టౌన్ కొత్తరోడ్ నందుగల యూనివర్శల్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అద్భుతంగా జరిగాయి. విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా కనువిందు చేసారు. పాఠశాల ఆవరణంతా సంక్రాంతి ముగ్గులతో అలంకరించారు. ముగ్గులు చుట్టూ సంప్రదాయ నృత్యాలు, గీతాలతో సందడిచేసారు. పాఠశాలలో ఇలాంటి వేడుకలను నిర్వహించటంద్వారా మన సంస్కృతీ సంప్రదాయలను నేటి తరాలకు అందించగలుగుతామని కరస్పాండెంట్ జి.నారాయణరావు తెలిపారు

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విజయనగరం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తమ సంస్థ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా ఎం. హరిజవహర్ లాల్ శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన ఉద్యోగులను అభినందించారు. రక్తదానం ప్రాణదానం తో సమానంగా భావిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో రక్తం కొరత అనేది లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానంకు ముందుకు రావాలన్నారు. జిల్లాలో మూడు సామాజిక అంశాలపై ప్రజల భాగస్వామ్యం కోరుతున్నామని కలెక్టర్ చెప్పారు. రక్తదానం ప్రోత్సహించడం, పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, జల సంరక్షణ లో భాగంగా చెరువులను పరిరక్షించడం తదితర మూడు అంశాలకు ప్రాచుర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 100 మంది తమ సంస్థ ఉద్యోగులు శుక్రవారం రక్తదానం లో పాల్గొన్నట్లు ఎస్.ఈ విష్ణు వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ రక్తనిధి రక్తదానం చేశామన్నారు.

మొదటి పేజీ తరువాయి

## విశాఖ రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు

ప్రతిపక్ష నేత చంద్రబాబు చేస్తున్న ఉద్యమాలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. రాజధాని విషయంలో తెలుగుదేశం పార్టీలో ఏకాభిప్రాయం లేదని, విశాఖ జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటు ప్రతిపాదనను స్వాగతించిన విషయన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసిపి ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె.కె. రాజు మాట్లడుతూ అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ఇందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారని, వైఎస్సార్సీపీ రైతుల ప్రభుత్వమని ఏ ఒక్క అన్నదాతకు నష్టం కలిగించదన్నారు . మూడు రాజధానుల నిర్ణయాన్ని అన్ని ప్రాంతాల ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు.

రాజధాని విషయంలో ఉత్తరాంధ్ర ప్రజల గళం వినిపించేందుకే విశాఖ రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు అనే నినాదంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో కార్యక్రమంలో వైసీపి జిల్లా పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బర్కత్ అలీ, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు రెయ్యి వెంకటరమణ, నెట్టిమి ఉదయ్ బాస్కర్, మైనార్టీ నాయకులు షేక్ బాబ్జి, పప్పల సునిత, మాజీ కార్పొరెటర్ సదరం చిన్నప్పరావు, నంబాల ఈశ్వరావు తదితరులు పాల్గున్నారు.

## 13న హై పవర్ కమిటీ భేటీ

ఒకేచోట అభివృద్ధితో ఎంత నష్టపోయామో చరిత్ర చెబుతోందన్నారు. 13 జిల్లాల్లో అభివృద్ధి సమాంతరంగా జరగాలని మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.

ఇది గ్రాఫిక్స్ ప్రభుత్వం కాదు..

మంత్రి కన్నబాబు

కొద్ది రోజుల నుంచి టీడీపీ నేతలు డ్రామాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు తనదైన శైలిలో డ్రామాకు తెర తీశారు. రైతుల్లో లేనిపోని అపోహలతో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. అమరావతిలో భూ దందాను నడిపి ఆయన లబ్ది పొందాలని చూస్తున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చంద్రబాబుకు పట్టదా? వెనుకబడిన ప్రాంతాలు అలానే ఉండాలా? కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు. జోలె పట్టుకొని తిరగడానికి చంద్రబాబుకు సిగ్గులేదా? ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోంది. అభివృద్ధి వికేంద్రీకరణతోనే రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి. ఇది గ్రాఫిక్స్ ప్రభుత్వం కాదు. ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఆయన హామీ ఇచ్చారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధి దిశగా... మంత్రి మోపిదేవి వెంకటరమణ

ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, స్వలాభం కోసమే చంద్రబాబు తాపత్రాయపడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం మంచిదికాదని సూచించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి దిశగా ముందుకు వెళతాం అని ఆయన స్పష్టం చేశారు.

## జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ఓటరు జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. పకడ్బందీగా ప్రవర్తన నియమావళి అమలు చేయాలని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలట్ పేపర్ల ముద్రణ, ఓటరు జాబితా, పోలింగ్ సిబ్బంది అవసరాలు, పోలీసు బందోబస్తు తదితర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

మొదటి దశ లో అనకాపల్లి పార్ట్-1లో 10 మండలాలు 10 జడ్పిటిసిలు, 176 ఎంపిటిసిలు, పోలింగ్ స్టేషన్లు 603, నర్సీపట్నం పార్ట్-1లో 6 మండలాలు, 6 జడ్పిటిసిలు, 112 ఎంపిటిసిలు 370 పోలింగ్ స్టేషన్లు, విశాఖపట్నం లో 6 మండలాలు, 6 జడ్పిటిసిలు, 86 ఎంపిటిసిలు, 273 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు చెప్పారు. రెండవ దశ లో అనకాపల్లి పార్ట్ -2లో 2 మండలాలు 2 జడ్పిటిసిలు, 38 ఎంపిటిసిలు, 130 పోలింగ్ స్టేషన్లు, నర్సీపట్నం పార్ట్-2లో 4 మండలాలు, 4 జడ్పిటిసిలు, 67 ఎంపిటిసిలు, 215 పోలింగ్ స్టేషన్లు, పాడేరు డివిజన్‌లో 11 మండలాల్లో 11 జడ్పిటిసిలు, 172 ఎంపిటిసిలు, 486 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. 39 మంది రిటర్నింగ్ అధికారులు, 39 మంది ఎంపిడిఓలు, 39 తహసిల్దార్లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. వీరికి శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ఆయన వివరించి, పోలీసు బందోబస్తు గూర్చి తెలియజేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ తోపాటు రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమీషనర్ గిరిజా శంకర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అట్టాడ బాపూజీ, డిసిపిలు ఉదయ్ భాస్కర్, రంగారెడ్డి, డిఆర్‌డీ ఎం శ్రీదేవి, జిల్లా పరిషత్ సిఇఓ,డిపిఓ నాగార్జున సాగర్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దండి

31 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. అమరావతి నుండి కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, తదితరులు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా నుండి కలెక్టర్ తో పాటు ఆర్.డబ్ల్యూ .ఎస్. ఎస్.ఇ. రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 13 జిల్లాల్లో ఏసీబీ దాడులు

వెస్ట్‌జోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్‌కి వస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న సమాచారంతో సోదాలు చేస్తున్నామని ఏసీబీ డిఎస్పీ నాగేశ్వరరావు వెల్లడించారు. ఎనిమిది మంది అనధికార డాక్యుమెంట్ రైటర్స్ నుంచి రూ.50వేలు, రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది దగ్గర నుంచి రూ.11 వేలు నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

అనంతపురం: అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ మూర్తి నుంచి రూ.2.15 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ తో పాటు, కొంతమంది ప్రైవేటు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

తూర్పుగోదావరి: కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు నిర్వహించారు.దాడులు జరుగుతున్నాయని ముందుగానే సమాచారం అందడంతో కొందరు అధికారులు తప్పించుకున్నారు. కాకినాడ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. కార్యాలయ సిబ్బంది వద్ద అనధికారికంగా లెక్కల్లో లేని రూ.1,29,640 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ప్రజల నుంచి 14400 కాల్ సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులతో రాష్ట్రవ్యాప్తంగా సోదాలు నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోదాలు చేపడుతున్నామని ఏసీబీ అడిషనల్ ఎస్పీ రవికుమార్ వెల్లడించారు.

ప్రకాశం: జిల్లాలోని సింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. పలువురి సిబ్బందిని ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. సోదాలు కొనసాగుతున్నాయి.

## బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి

విశాఖపట్నం : బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి దీనికోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి కూరెళ్ళ శాస్త్రి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం అక్కయ్యపాలెం లో గల బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సొసైటీ ద్వారా రుణం పొందిన లబ్ధిదారులకు సుమారు 20 లక్షల రూపాయల రుణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ బ్రాహ్మణులు తాము చేస్తున్న విధులతో పాటు బ్రాహ్మణులు అభ్యున్నతికి కూడా కొంత సమయం కేటాయించాలని సూచించారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం సొసైటీ మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని చేసుకొని తద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ సభ్యులు మరికొంత మంది సభ్యులను చేర్చడంలో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు సొసైటీ అభివృద్ధికి కృషి చేసిన సొసైటీ డైరెక్టర్ వెల్లంకి బాను మూర్తినీ శాస్త్రి అభినందించారు. కార్యక్రమంలో సొసైటీలో మంజూరైన రుణాలు సొసైటీ పథకాలు సభ్యుల వివరాలు డైరెక్టర్ భానుమూర్తి తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది కె ఎస్ శంకర్, పోర్టు విశ్రాంత ఇంజనీరింగ్ అధికారి కె రామచంద్ర రావు, సొసైటీ బ్రాంచ్ మేనేజర్ కామేష్, సిబ్బంది అధిక సంఖ్యలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఏఏపై విస్తృత ప్రచారం

విశాఖ సిటీః వారసత్వ (సవరణ) చట్టం -2019 అవగాహనకై జనజాగరణ కోసం గృహ సంపర్క్ అభియాన్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని 09-01-2020 సాయింత్రం 17వ వార్డులో నిర్వహిస్తున్న వార్డు బిజేపి అధ్యక్షుడు కదిరి రాము, వార్డు ఉపాధ్యక్షుడు ఎం రాజేస్వరరావు, కదిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి రాధా కృష్ణ, కార్యదర్శి పిల్ల పావని, బూత్ కమిటీ అధ్యక్షులు తెడ్డు శ్రీనివాస్, కె ధనలక్ష్మి, కె సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఏఏపై అవగాహన చేయడంతో పాటు, కరపత్రాలను పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా కదిరి రాము మాట్లాడుతూ, సిఏఏ కు మద్దతుగా నిలవడం 137 కోట్ల భారతీయుల భాద్యత అని, ఈ దేశ సార్వభౌమత్వానికి, సిఏఏ శరణ్యమని పిలుపు నిచ్చారు. సిఏఏపై జరుగుతోన్న గ్లోబెల్స్‌ను త్రిప్పి కొట్టాలన్నారు. నిజం నిలకడ మీద నిలుస్తుందని, అంతవరకూ స్ఫూర్తితో వ్యవహరిస్తూ, ప్రజల్లోకి సిఏఏ నిజాలను, వాస్తవాలను, తీసుకొని వెళ్ళవలసిన విధి, మన అందరి పైన ఉందని అభిప్రాయ పడ్డారు. సిఏఏ పై వార్డులో మంచి స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

# యం.పి. రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం నాయకుడు కాంతారావు డిమాండ్
- ఏ.యూ.జ్యోతీరావు పూలే విగ్రహం దగ్గర ప్రెస్‌మీట్

ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ వైవిధ్యమైన మూడు ప్రాంతాల్లో సమాన ప్రాతిపదికన అభివృద్ధే లక్ష్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం విశాఖపట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ఏపీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించడాన్ని ఓర్చుకోలేని ఉత్తరాంధ్ర అభివృద్ధి నిరోధకుడు, ఉత్తరాంధ్ర జిల్లాల ద్రోహి శ్రీకాకుళం ఎమ్.పి. కింజరపు రామ్మోహన్ నాయుడు జై అమరావతి అని ప్రకటించడాన్ని ఉత్తరాంధ్ర ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం నాయకుడు బి. కాంతారావు పేర్కొన్నారు. నీ తండ్రి కింజరపు ఎర్రంనాయుడు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గురించి వివిధ సందర్భాలలో గళమెత్తి అభివృద్ధి ఆకాంక్షించేవారు. కానీ తండ్రికి తగిన తనయుడిగా ఉత్తరాంధ్ర అభివృద్ధి నిరోధకునిగా, ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయికి నిలిచిపోతావు. కాబట్టి ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రోడ్లపై తిరగాలని, శ్రీకాకుళంలో వెనుకబాటుతనం అభివృద్ధి గురించి మాట్లాడని నీవు ఎం.పి. పదవికి రాజీనామా చేసి నైతిక బాధ్యత వహించవలసినదిగా డిమాండ్ చేస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక రాజధానిగా అన్నీ సదుపాయాలు, నింగి, నీరు, నేల ప్రమాణాలకు మార్గాలకు అనుకూలమైనటువంటి విశాఖపట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటించడం అనేది భవిష్యత్ తరాలకు అక్షయ పాత్రలాంటిది. ఉద్దానం సమస్యను ప్రస్తావించలేని నీవు జై అమరావతి అని ఎలా డబ్బా కొట్టుకోగలవు. కనీస అవసరాలైన ఆరోగ్యం, విద్య, ఆహార భద్రత లేనటువంటి ఉత్తరాంధ్రకు విశాఖపట్నం రాజధానిగా ప్రకటించడం మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్న సంగతి మీకు కనపడలేదా! అంత మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు రాబోవు ధాన్యం కరువును గుర్తించి, గ్రీన్‌బెల్ట్‌గాను, అగ్రిబెల్ట్‌గాను ఉన్న అమరావతిలో వ్యవసాయ భూములను పరిరక్షించే బృహత్తరమైనటువంటి కార్యక్రమానికి మద్దతు తెలుపకపోగా అతి సారవంతమైన వ్యవసాయ భూముల్ని అభివృద్ధి పేరిట విధ్వంసం చేయడానికి నీ మద్దతు అన్న సంగతి నీవు గుర్తెరగలేదా! నీ యొక్క అమరావతి మద్దతు ప్రకటించడమనేది ఉత్తరాంధ్ర ప్రజలు క్షమించలేని నేరం ఉత్తరాంధ్ర ప్రజలు త్వరలో నీకు గుణపాఠం చెబుతారు. నీ వ్యవహార శైలి ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే విధానాల వల్ల మీ తండ్రి ఆత్మ ఘోషిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, ఏ.యూ. అధ్యక్షులు బి.మోహన్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఎం.కళ్యాణ్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు ప్రసాద్, లక్ష్మణ్, త్రినాథ్ మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు మరొక షాక్!

- తెల్లరేషన్ కార్డుదారులకు నిరాశే
- పండగకు అదనపుకోటా రద్దు
- జగన్ సర్కార్ కీలక నిర్ణయం

అనంతగిరిః సంక్రాంతి పండుగకు అదనంగా కోటా సరుకుల కోసం ఎదురుచూసే రేషన్ కార్డుదారులకు నిరాశే మిగిలింది. పండుగ సందర్భంగా అదనంగా సరుకులు ఇచ్చే విధానానికి వైసీపీ ప్రభుత్వం మంగళం పాడింది. ప్రతి నెల సాధారణంగా ఇచ్చే సరుకులతోనే సరిపెట్టేసింది. పైగా కందిపప్పులో సగం మేర కోత వేసింది. సంక్రాంతికి అదనపు సరుకులు ఇవ్వరా? అంటూ తెల్ల రేషన్‌కార్డుదారులు డీలర్లను ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత తెలుగుదేశం హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని మతాలకు చెందిన నిరుపేదలు సైతం ఆయా ప్రధాన పండుగలను సంతోషంతో జరుపుకోవాలన్న ఉద్దేశంతో కొన్ని ముఖ్యమైన సరుకులను ఉచితంగా అందజేశారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు ప్రతి ఏటా ఆయా మతాలకు చెందిన వారికి ప్రత్యేకంగా నూనె, కందిపప్పు, శనగలు, నెయ్యి, బెల్లం, పంచదారను ఒక సంచిలో వేసి రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేయించారు. దీంతో పేద కుటుంబాల వారు ఎంతో ఆనందంగా పండుగ చేసుకునేవారు. ఇవికాకుండా ప్రతి నెలా బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు, నూనె సరఫరా వంటివి సరఫరా చేశారు. అయితే గత ఏడాది జరిగిన ఎన్నికల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా ముఖ్యమైన పండుగలకు రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సరుకులు ఇచ్చే విధానాన్ని నిలిపివేసింది. రంజాన్, క్రిస్మస్‌లకు కానుకులు ఇవ్వలేదు. సంక్రాంతికి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. గతంలో మాదిరిగా సంక్రాంతికి అదనపు సరుకులు ఇస్తారని తెల్లరేషన్‌కార్డుదారులు ఎంతో ఆశపడ్డారు. విశాఖ జిల్లాలో 12.54 లక్షల తెల్లరేషన్‌కార్డుదారులు ఉన్నారు. వీరిలో అత్యధిక మంది సంక్రాంతి కానుకులకు ఎదురుచూసేవారే వుంటారు. వైసీపీ ప్రభుత్వం ఈ కానుకలను మంగళం పాడిన విషయం తెలియక పలువురు కార్డుదారులు సంక్రాంతి సరుకుల కోసం రేషన్ డీలర్లను వాకబు చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత పండుగ కానుకులు లేవని, కనీసం సంక్రాంతికి అదనపు సరుకుల పంపిణీ కూడా లేదని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చే సరుకులతో పేదవారు పండుగ చేసుకునే వారని ఇప్పుడు ధరల పెరుగుదలతో పండగ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు జన్ని అప్పారావు అన్నారు,

# విశాఖిలో 6వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ ఎవరి కోసం?

## సిపిఎం సూటి ప్రశ్న?

విశాఖ సిటీః అమరావతిలో ల్యాండ్ పూలింగ్ క్రింద అసైన్డ్ చేసిన భూములను రద్దు చేసి రైతులకు అప్పగిస్తామంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశాఖలో మాత్రం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

విశాఖలో 6100 ఎకరాలు భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించడానికి ప్రభుత్వ సిద్ధమౌతోంది. ఇందులో 1,000 ఎకరాలు విఎంఆర్‌డిఎకు మరో 2,700 ఎకరాలు ఇళ్ళ స్థలాల కోసం సేకరిస్తున్నట్లు తెలియజేస్తున్నారు. మిగిలిన 2,400 ఎకరాలు ఎవరి కోసం? ప్రతిపక్ష హోదాలో ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకించిన జగన్ , నేడు ముఖ్యమంత్రి హోదాలో ల్యాండ్ పూలింగ్ చేస్తామనడం ద్వంద్వనీతి కాదా? ఏళ్ళ తరబడి పేదల సాగులో ఉన్న అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నిండం అన్యాయం. గతంలో చంద్రబాబు, ఇప్పుడు జగన్ విధానాల్లో ఎటువంటి మార్పులేదని ఈ ల్యాండ్ పూలింగ్ ద్వారా తేటతెల్లమౌతోంది. బిల్డ్ ఏపి పేరుతో విశాఖ నగరంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల భూములు, ప్రభుత్వ భూములు ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నాలు చేశారు. దీనిని ప్రజలందరూ వ్యతిరేకిచడంతో వెనక్కి తగ్గారు.

ల్యాండ్ పూలింగ్ చేయడం లేదని స్వయాన రాష్ట్ర హైకోర్టుకు ట్రైజంక్షన్ భూములు సేకరించిన సందర్భంగా గతంలో తెలియజేశారు. నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గతంలో పుడాగా ఉన్నప్పుడు విశాఖ భూములు రైతుల నుండి ల్యాండ్ పూలింగ్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంది. నేడు ల్యాండ్ పూలింగ్‌కి వెళ్లడమంటే కాకుల్ని కొట్టి గెద్దలకు అప్పజెప్పడానికి ప్రభుత్వమే ఈ చర్యలకు పూనుకుటుంది. దీనివల్ల అసైన్డ్ లబ్ధిదార్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది.

కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆమోదయోగం లేకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించే ప్రతిపాధననలు వెంటనే విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

# శ్రీచైతన్యలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాఖ సిటీః స్థానిక శ్రీ చైతన్య స్కూల్, రాంనగర్ బ్రాంచిలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ డి.భాను గణేష్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రస్తుత తరానికి చెందిన విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరికీ ఉందని, అందుకే శ్రీచైతన్య అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన గ్రామీణ వాతావరణం, దేవాలయం, బొమ్మల కొలువు, రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. హరిదాసు, రైతులు మరి వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. భోగీకి ప్రతీకగా భోగిమంటలు వేసి, సంక్రాంతి ముగ్గులలో గొబ్బెమ్మలని పెట్టి చుట్టూ నృత్యాలతో అలరించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉత్తరాంధ్రా జోన్ ఎ.జి.ఎం. సురేష్ విద్యార్థులకు, తల్లితండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడంలో సంతృప్తి

ఎస్బిఐ మేనేజర్ పి. మల్లేశ్వరరావు -- నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

సబ్బవరంః పేదలకు సేవ చేయడంలో సంతృప్తి ఇస్తుందని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పి మల్లేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం స్థానిక ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 150 మంది నిరుపేదలకు ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ పి. మల్లేశ్వరరావు పాల్గొని పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ ఆయన చేతుల మీదుగా ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని అన్నారు. పేదలకు సేవ చేస్తూ మదర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి.సత్య గంగరాజు మాస్టర్ ను అభినందించారు . ట్రస్ట్ చైర్మన్ సత్య గంగరాజు మాట్లాడుతూ ట్రస్టు సభ్యుల సహకారంతో ప్రతి నెల నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నానని అన్నారు అంతేకాకుండా ఉచిత వైద్య శిబిరాలు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు ఈ పంపిణీ కార్యక్రమం సబ్బవరం నుంచి వైజాగ్ వరకు రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు ఆహార పట్టాలు పంపిణీ చేశామన్నారు . ఈ కార్యక్రమంలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ కె. సూర్య నారాయణ, చైతన్య, శ్యామల, తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

**- పట్టుబడ్డ 83 వేల 660 అనధికార నగదు - ఎసిబి అడిషనల్ ఎస్‌పి షకీలాభాను**

అనకాపల్లి .... అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అడిషనల్ ఎస్‌పి షకీలాభాను ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ సోదాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సోదాల్లో 14 మంది ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల నుండి 33,660 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. రికార్డు రూమ్‌లో మరో 50 వేల రూపాయల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ నలుగురు ప్రైవేటు వ్యక్తుల ద్వారా డాక్యుమెంటేషన్ సంబంధించిన పనులు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. అలాగే ఏ డాక్యుమెంట్‌కు ఎంతెంత తీసుకున్నారు వివరాలతో కూడా స్లిప్పులు కూడా లభ్యమయ్యాయన్నారు. అలాగే కార్యాలయంలో పలు ఇరెగ్యులారిటీస్ కూడా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇటీవల గాజువాక, మధురవాడలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తమకు ఉన్న సమాచారంతో అనకాపల్లిలో సోదాలు చేపట్టామని తెలిపారు. ఈ వివరాలను తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సోదాల్లో ఏఎస్‌పి రంగరాజు, సిఐలు జి.అప్పారావు, గఫూర్, లక్ష్మణమూర్తి, రమేష్, ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# తన స్వార్థమే బాబుకు పరమార్థం

## వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు

విశాఖ సిటీః చంద్రబాబు పదవిలేకుండా ఆరు నెలలు కూడా ఉండలేకపోతున్నారు. తాను తప్ప ఆ కుర్చీలో ఎవరున్నా సహించలేకపోతున్నారు. తన స్వార్థమే ఆయనకు పరమార్థం. ఎవరిని ఏమి చేసయినా మళ్లీ కుర్చీలోకి రావాలి. దానికోసం దేనికైనా సిద్ధం. జగన్ ఇమేజ్ పెరిగిపోతున్నందున ఆ వ్యక్తిత్వాన్ని హరించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఏ మాజీ ముఖ్యమంత్రీ చంద్రబాబులా ప్రవర్తించలేదు. పిచ్చికుక్క కరిచిందేమో అని అనుమానం కలుగుతోంది. ప్రతిపక్షం అరాచకంగా ప్రవర్తించటం ఇక్కడే చూస్తున్నాం. కాంగ్రెస్‌తో కలిసి మోడీని పడగొడతానని తొడగొడితే కాంగ్రెస్‌కే ఈయన వల్ల నష్టం జరిగింది. ప్రజాస్వామ్యంలో పోరాడే విధానం ఇది కాదు... ఖబడ్దార్... అంతు చూస్తా... తదితర మాటలు భావ్యమా? అసెంబ్లీలో రాజధాని మార్పు బిల్లు పెడతారు. అక్కడ చర్చించండి.

***బిక్షాటన దేనికి?***

***మీరు అయిదేళ్లలో సంపాదించింది చాలదా?***

మీరు అయిదేళ్లలో వసూలు చేసిన విరాళాలు ఏమయ్యాయి? ప్రాంతీయ విద్వేషాలు ఎందుకు రెచ్చగొడుతున్నారు? వైకాపా ప్రభుత్వానికి ఇంకా నాలుగున్నరేళ్ల పాలనా కాలం ఉంది. ఈలోగా సమర్ధ పాలన అందించి ప్రజల తీర్పు కోరుతారు. మొన్న ఎన్నికల్లో మీరు పక్కన కూర్చోండని విస్పష్ట తీర్పు ఇస్తే మీకు జగన్ని డిమాండు చేసే హక్కు ఎక్కడ ఉంది? ఇంటికొకరు రండి అంటున్నారు? ఎందుకు? బకాసురునిలా వారిని తినేయటానికా? విద్యార్థుల భవిష్యత్తు పాడు చేస్తారా? విశాఖ వారు, ఉత్తరాంధ్ర ప్రజలూ రాజధానని కోరుకోలేదని మీకు ఎవరు చెప్పారు? మీకు మా గురించి మాటాడే హక్కు మీకు ఎక్కడిది అని దాడి వీరభద్రరావు ప్రశ్నించారు. రాజధాని పేరుతో అరాచక శక్తులు వస్తాయా? మేము అంత చేతకాని వారం కాదు. అమరావతిలో అన్నీ సిద్ధంగా ఉన్నాయా? రెండున్నర లక్షల కోట్ల డబ్బు అప్పుతెచ్చి అందులో అయిదారు వేల కోట్లు మాత్రమే ఎందుకు రాజధానిమీద వెచ్చించారు? కేంద్రం ఇచ్చిన 2,500 కోట్లు ఏమి చేశారు? మూడు పంటలు పండే భూములను రాజధాని పేరిట బలవంతంగా తీసుకుని వారిని రోడ్డున పడేసింది మీరే కదా? రైతులు ప్రభుత్వం వద్దకు పోకుండా అడ్డుపడి వారితో ఉద్యమం చేయించి వారిగొంతు కోస్తున్నారు? రైతులను బలిపశువులుగా మార్చి తన పబ్బం గడుపుకుంటున్నారు చంద్రబాబు. ఒక పత్రికలో రోజూ కొన్ని భవనాల బొమ్మలు వేసి ఇదే అమరావతి అంటున్నారు. నిర్మాణం అయిపోయిందంటున్నారు. ఆ పేపరు మొదట విశాఖలో పెట్టి ఎదిగారు. ఇపుడు విశాఖకు అన్యాయం చేస్తారా? మా మనోభావాలు దెబ్బతీస్తారా? బాబుగారి ప్రయోజనాలే మీకు ముఖ్యమా? అన్ని ప్రాంతాలూ సమానం కాదా? ఇకనైనా సమన్యాయం పాటించి వాస్తవాలు రాయించండి.

కమిటీలన్నీ బోగసా? హైపవర్ కమిటీకి వెన్నెముక లేదంటారా? నారా అనే పేరు కలిసి ఉన్న 'నారా'యణ కమిటీ చెపితే సరిపోతుందనుకున్న మీరు ఇప్పటి కమిటీలు బోగస్ అంటారా? బోస్టన్ కమిటీ గొప్పదనం మీకు తెలీదా? మీరు నోట్ల రద్దు సమయంలో ఈ కమిటీని నియమించుకోలేదా? దయచేసి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు నిర్మాణాత్మక సహకారం అందించండి.

విశాఖలో తెలుగుదేశం వారంతా రాజధానిని స్వాగతించారు. కానీ మళ్లీ మూతికి గుడ్డలతో దీక్ష చేయటం హాస్యాస్పదమని దాడి వీరభద్రరావు అన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/బిఇఆర్/19-20/119**

1. ఎన్-డి (వి) వద్ద ఎస్ఎంయు డిపార్ట్‌మెంట్‌లో మల్టీ ఆపరేటర్ వెల్డింగ్ మెషీన్ యొక్క సరఫరా, ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్ కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 27,300/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 20 జనవరి 2020/1030 గం.లకు **ఎంవైఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **03 ఫిబ్రవరి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0233/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## మంటల్లో ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా పొగమంటలతో అల్లాడిపోతున్నదనేది ప్రపంచమంతా బాధతో గమనిస్తూనే ఉన్నది. కానీ అంతకన్నా బాధాకరమైన పోకడ ఈ మంటలకు గల కారణాలను కప్పిపెట్టి కల్పితాలనే వాస్తవాలుగా ప్రచారం చేయడం. ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున కన్సర్వేటివ్ నాయకుల తరపున అక్కడి మీడియా ఈ బాధ్యతను భుజాన వేసుకున్నది. మంటలు ఎప్పుడూ ఉండేవే కొత్తేమి ఉన్నదనే సాధారణ అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించే ప్రయత్నం బలంగా సాగుతున్నది. వానలు, వరదలు, తుఫానులు, కార్చిచ్చులు మొదలైనవన్నీ గతంలో కూడా ఉన్నవే. కానీ వాతావరణ మార్పుల వల్ల అవి మరింత తరచుగా వస్తాయనీ, తీక్షణంగా ఉంటాయని శాస్త్రవేత్తలు పదేపదే చెబుతూనే ఉన్నారు. ఆస్ట్రేలియా పొదమంటల విషయంలోనూ ఇదే జరుగుతున్నది. కానీ ఆస్ట్రేలియా ప్రభు త్వం, మీడియా తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, భిన్న మాధ్యమాల ద్వారా తప్పు సమాచారం వ్యాపింపజేస్తున్నాయి. వాతావరణ మార్పును అరికట్టాలని కోరుతున్న వారిపైనే బురద జల్లుతున్నాయి. ఆస్ట్రేలియాలో పర్యావరణానికి హాని కలిగించే నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని కన్సర్వేటివ్ నాయకులను వెనుకేసుకురావడమే ధ్యేయంగా మీడియా వ్యవహరిస్తున్నాయి. వీలైనంత వరకు వాతావరణ మార్పుపై చర్చ జరుగకుండానే పక్కదారి పట్టించే ప్రయత్నాలు వ్యూహాత్మకంగా సాగిస్తున్నాయి. ఈ మంటలకు వాతావరణ మార్పునకు సంబంధం లేదని మానవులే కావాలని అంటిస్తున్న మంటలని ప్రచారం సాగుతున్నది. ప్రపంచంపై మానవుల ఉనికికే ప్రమాదం తలెత్తుతున్న దశలో ఒక వాస్తవాన్ని మరుగునపరిచేందుకు, ప్రజలను తప్పుదారి పట్టించడానికి కుట్రపూరితంగా ప్రయత్నాలు సాగడం ప్రమాదకరమైన పోకడ. గతేడాది సెప్టెంబర్ నుంచి ఆస్ట్రేలియాను పొగమంటలు అతలాకుతలం చేస్తున్నాయి. 25 మంది ప్రాణాలు ఆహుతైపోయాయి. అనేక పట్టణాల నుంచి జనాల్ని ఖాళీ చేయించాల్సి వచ్చింది. కోటిన్నరకు పైగా ఎకరాల మేర అడవులు దగ్ధమయ్యాయి. ఆస్ట్రేలియా అంటే కంగారూలు గుర్తుకొస్తాయి. ఒక్క కంగారూలే కాదు, భిన్నజాతులకు చెందిన వందకోట్ల జంతువులు ఈ మంటలకు బలయ్యాయి. ఈ నెల ఆరంభం లో మంటలు మరింత తీవ్రమయ్యాయి. వేలా ది మంటలార్పే బృందాలు రంగంలోకి దిగినప్పటికీ, ఆ ప్రకృతి ఆగ్రహాన్ని మానవ మాత్రులు చల్లార్పలేని నిస్సహాయత నెలకొన్నది. వాన జల్లుల వల్ల కొంత ఊరట కలిగినప్పటికీ, మం టల పరిస్థితులో మార్పులేదు. దీర్ఘకాలం, తీవ్ర స్థాయిలో ఉష్ణ పరిస్థితులు ఉండటం వల్ల తరచుగా, తీవ్రస్థాయిలో మంటలు వ్యాపిస్తాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆస్ట్రేలియాలోని పలు ప్రాంతాల్లో కరువు తాండవిస్తున్నది. డిసెంబర్ నుంచి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత కనిపిస్తున్నది. గత నెలలో ఒకటిరెండు రోజులైతే ఉష్ణోగ్రత నలభై డిగ్రీల సెల్సియస్‌ను దాటింది. వేడి వాతావర ణం, సుదీర్ఘ కరువు, ప్రచండగాలులు మంటలు వేగంగా విస్తరించడానికి కారణమయ్యాయి. 2009 ఫిబ్రవరిలో ఇటువంటి పొద మంటల వల్లనే 180 మంది ప్రాణాలు కోల్పోయారు. హిందు మహాసముద్రం తూర్పు పశ్చిమ ప్రాంతాల మధ్య ఉష్ణోగ్రత వైవిధ్యం అరువై ఏండ్లలోనే భారీగా కనిపిస్తున్నదనీ, ఈ కారణంగానే తూర్పు ఆఫ్రికాలో సగటు కన్నా భారీ వానలు, వరదలు- ఆగ్నేయాసియాతో పాటు ఆస్ట్రేలియాలో కరువులు నెలకొంటున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 1910 నుంచి చూస్తే ఆస్ట్రేలియా ఒక డిగ్రీ సెల్సియస్ వేడెక్కింది.1950 నుంచి వేడి పెరుగుతూ ఉన్నది. కానీ ఆస్ట్రేలియా పాలకులు ఈ వాస్తవాలను గుర్తించడానికి ఇష్టపడటం లేదు. వాతావరణ మార్పు ను అరికట్టడానికి అన్ని దేశాల్లో ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే తాము నష్టపోతామని కొన్ని ఇంధన సంస్థలు భావిస్తున్నాయి. ఇవి ప్రభుత్వాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికి తప్పుడు సమాచారాన్ని వెదజల్లుతున్నాయి. ఆస్ట్రేలియాలోనూ ఒక మీడియా వ్యాపారికి చెందిన సంస్థలు, ప్రభుత్వం, కన్సర్వేటివ్ పార్టీ నాయకులు భారీఎత్తున ఈ తప్పుడు సమాచార ప్రసారం సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పు ప్రభావం కనిపిస్తున్నది. ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను మానవాళి అనుభవిస్తున్నది. ఇది మానవాళి మనుగడకు సంబంధించిన అంశం కావడంతో అమెరికా, యూరప్ సహా అన్నిదేశాల్లో ఆందోళన మొదలైంది. దీంతో వివిధ దేశాల ప్రభుత్వాలు పర్యావరణహితమైన విధానాలు అనుసరించకతప్పని పరిస్థితి ఏర్పడ్డది. ప్రజల జీవన సరళిలోనూ మార్పు రావాలన్న చైతన్యం ఇప్పుడిప్పుడే మొదలైంది. ఈ ఉద్యమాన్ని ఇదే ఊపుతో ముందుకు పోనిస్తే, భవిష్యత్‌తరాలు ఈ భూగోళంపై బతుకగలుగుతాయి. కానీ తప్పుడు సమాచారం అంది స్తూ, అవే విధ్వంసక విధానాలు అనుసరిస్తే మానవాళి మాత్రమే కాదు, సకల జీవరాశులూ అంతరిస్తాయి. ఇంత విపత్తు ముంచుకొస్తుంటే యథాలాపంగా వ్యాపార అవసరాల కోసం తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం తగదు.

# జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## తహశీల్దార్ కె.పద్మావతి

పెద్దాపురంః రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా జూదపు కోడిపందాలు, అశ్లీల నృత్యాలు, జూదాల పట్ల హైకోర్టు ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె.పద్మావతి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని 23 గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, విఆర్వోలతో కోడిపందాల నిషేధంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పద్మావతి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం జూదపు కోడి పందాలు నిషేదమని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా సెక్రటరీలు, విఆర్వోలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు కోడిపందాల నిర్వహణపై సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎ.రమణారెడ్డి మాట్లాడుతూ జూదపు కోడిపందాలు అరికట్టడంపై ఇప్పటికే నిషేదాజ్ఞలు ఉన్నాయని, పంచాయతీ పరిధిలో ఉన్న అధికారులు కోడిపందాలపై నిఘా ఉంచి సమాచారం తెలియజేస్తే కేసులు పెట్టడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. సురేష్ మాట్లాడుతూ పెద్దాపురం పోలీసు స్టేషన్ పరిధిలో రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎటువంటి జూదపు కోడిపందాలు నిర్వహించిన చర్యలు తప్పవని, వీటికి సంబంధించిన సమాచారాన్ని గ్రామ సెక్రటరీలు,విఆర్వోలు ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ 144 సెక్షన్ ఈ నెల 24 వ తేదీ వరకూ అమలులో ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పోలీసు శాఖ మండలంలో గతంలో కేసుల ఆధారంగా కోడిపందాలు నిర్వహించిన గ్రామాలను గుర్తించి,వీటిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు.పందాల నివారణకు తహశీల్దార్ ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి నిఘాను విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎంజి.రాఘవులు, పంచాయతీ సెక్రటరీలు, విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ సినర్జీలో సంక్రాంతి సంబరాలు

పెద్దాపురంః జాతి ఔన్నత్యం గుర్తింపబడాలంటే సాంప్రదాయ విలువలు పరిరక్షింపబడాలని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ డైరక్టర్ శ్రీ విజయ్ ప్రకాష్ హితవు చెప్పారు. సంక్రాంతి పండుగ రాకను పురస్కరించుకొని స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్‌లో జరుపుకున్న సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్ర దాయ వస్త్రధారణలో విచ్చేసి, ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యాలయ ప్రాంగణమంతా పల్లెవాతావరణాన్ని ప్రతిబింబించింది. ఎడ్లబండ్లు, గంగిరెద్దులు, ముగ్గులు, గొబ్బెమ్మలు, చెఱకు గడలు, వరి కంకులు, జంగమదేవర, బొమ్మల కొలువు, భోగిమంటలతో, సంక్రాంతి పాటలతో కోలాహలంగా మారిన ఈ సందర్భంలో విద్యార్థులచే ఉపాధ్యాయులు వైకుంఠపాళి, పులిమేక, తొక్కుడు బిళ్ళ, గాలిపటాలు, అష్టాచామ్మా, వామన గుంటలు, చింతపిక్కలు, గవ్వలు, 7 పెంకులు, దూదూపుల్ల, చాకలిబండ మొదలగు ఆటలు నేర్పించి ఆడించారు. సంక్రాంతి ప్రాముఖ్యాన్ని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద గీతాలు, భోగిపండ్ల కార్యక్రమం, హరిదాసుల కీర్తనలు ఆనాటి తెలుగు వైభవాన్ని ఈనాటి పిల్లలకు చాటి చెప్పారు. పిల్లల తల్లిదండ్రులకు సాంప్రదాయ వస్త్రధారణ పూల మాల (విజయమాల), సాంప్రదాయ వంటల పోటీ (వంటింటి మహారాణి), రంగవల్లుల పోటీలు, గోరింటాకు (మెహందీ) పోటీలు మరియు గాలి పటాలు ఎగురవేయడం, తాడు బొంగరం ఆటలలో తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి విజేతలకు పాఠశాల డైరెక్టర్ శ్రీ విజయ్ ప్రకాష్ చేతులమీదుగా బహుమతులు ప్రదానంచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ చిట్టూరి విజయ్ ప్రకాష్, చిట్టూరి సమీరా, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.యస్. మూర్తి, పాఠశాల సి.ఓ. ఓ. లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్.రావు, కోఆర్డినేటర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎమ్పీటీసీఎన్నికల ఏర్పాట్లకు సిద్ధం కావాలి

శ్రీకాకుళం: జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఎన్. రమేష్ కుమార్ అన్నారు. శుక్ర వారం జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఎన్. రమేష్ కుమార్ రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమీషనర్ గిరిజా శంకర్ తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికలకు కూడా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, పకడ్బందీగా ప్రవర్తన నియమావళి అమలు చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు. బాలట్ పేపర్ల ముద్రణ, ఓటరు జాబితా, పోలింగ్ సిబ్బంది అవసరాలు, పోలీసు బందోబస్తు తదితర అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసు సూపరింటెండెంట్ ఆర్.ఎన్. అమ్మి రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ జి.చక్రధర రావు, డీపీఓ వి.రవి కుమార్, అర్డబ్ల్యూఎస్ ఎస్ఇ టి.శ్రీనివాసరావు, సమగ్ర శిక్షా అభియాన్ ఇఇ వి.వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయం

## ఆదర్శమూర్తి



తన మతం, పర మతం
స్వజాతి, పరజాతి
అన్న సంకుచిత భావనలతో
ఉన్న మానవజాతి
హితం కోసం
మహోదయం
చేయ సంకల్పించి
సర్వమత సభనే
వేదికగా చేసుకుని
మానవ మనుగడకు
అనర్థ హేతువులైన
మత ఛాందసం
జాతి వైషమ్యాలను
త్యజించాలని
ఉద్బోధించి
మూఢ, అంధ విశ్వాసాలను
విసర్జించిన నాడే
వసుధైక కుటుంబం
విరాజిల్లుతుందని
ప్రబోధించి
సర్వమత సహనాన్నే కాక
సర్వమతాలు సత్యాలన్న
హిందూమత ఔన్నత్యాన్ని
వినమ్రంగా విశ్వానికి
చాటి చెప్పిన ఆదర్శమూర్తి
స్వామి వివేకానందుడు

--ఆర్. శంకర్

# కళింగనగర్ ఈస్ట్‌పార్క్‌లో వనితావాకర్స్ సంక్రాంతి సంబరాలు

కళింగనగర్ ఈస్ట్‌పార్క్‌లో మహిళా వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలలో యువతులు రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొనగా తిలకించడానికి అధిక సంఖ్యలో కాలనీ మహిళలు అత్యంత ఉత్సాహంగా హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా లలితారెడ్డి స్నిగ్ధలు ముగ్గులను పర్యవేక్షించి విజేతలను ప్రకటించారు.సంక్రాంతి విశిష్టతను తెలియజెప్పే విధంగా భోగి మంటలు, సంక్రాంతి వంటకాలు, గంగిరెద్దుల చిత్రాలతో రంగంగుల ముగ్గులతో పోటాపోటీగా తీర్చిదిద్దారు. విజేతలకు డిప్యూటీ గవర్నర్ ప్రమీలా, పూర్వ అధ్యక్షులు భాగ్యలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.. మానవసేవ మాధవసేవ అధ్యక్షులు భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యవర్గ సభ్యులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంతటి సదవకాశం ఇచ్చిన ఈస్ట్ పార్కు ప్రతినిధులకు మా ధన్యవాదాలు అని తెలిపారు.

మొదటి బహుమతి విజేతలు. ధనలక్ష్మి. విశాలాక్షి, రెండవ బహుమతి సంతోషి, దేవి, తృతీయా బహుమతి పొందారు.

# సంక్రాంతికి 100 అదనపు బస్సులు

## ప్రజా రవాణా శాఖ డిప్యూటీ కమిషనరు జి.వరలక్ష్మి

శ్రీకాకుళం: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల సౌకర్యార్థం 100 బస్సులను అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజా రవాణా శాఖ (ఆర్.టి.సి.) డిప్యూటీ కమీషనరు జి.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రజా రవాణా శాఖ (ఆర్.టి.సి.) కార్యాలయంలోని డిప్యూటీ కమీషనరు ఛాంబరులో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా అదనంగా 100 ప్రత్యేక బస్సులను వేసామని, ఇందు నిమిత్తం స్కూల్ బస్సులు, స్పేర్ బస్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. డిపో- 1 నుండి విశాఖపట్నానికి, డిపో-2 ద్వారా పాలకొండ, రాజాం, టెక్కలి, పాతపట్నం వంటి పరిసర ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని కలిగించడం జరిగుతున్నదన్నారు. హైదరాబాదుకు ప్రత్యేక సర్వీసుల క్రింద 30బస్సులను వేయడం జరిగిందన్నారు. పండుగకు ముందుగాను, పండగ తర్వాత ప్రి పొంగల్, పోస్ట్ పొంగల్, సర్వీసు సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9 నుండి 20వ తేదీ వరకు స్పెషల్ బస్సు సర్వీసులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు మరిన్ని అదనపు బస్సులను కూడా వేస్తామని తెలిపారు. విశాఖపట్టణానికి ప్రతీ అయిదు నిముషాలకు బస్సు సౌకర్యం వుంటుందన్నారు. ట్రాఫిక్ క్లియరెన్సు కోసం ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. మెయిన్ పాయంట్లలో గ్రౌండ్ బుకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసామన్నారు. సంక్రాంతికి గతేడాది రూ. 35 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. మెరుగైన సేవలను అందించడానికి ప్రజా రావాణా శాఖ కృషి చేస్తున్నదని తెలిపారు.

ఈ సమావేశానికి 1 మరియు 2 డిపో అసిస్టెంట్ కమీషనర్లు వి.ప్రవీణ, టి.కవిత, పిఆర్ఓ బిఎల్ పి.రావు తదితరులు హాజరైనారు.

# విశాఖ వాసులు రాజధానే కోరుకోవడం లేదు : చంద్రబాబు



రాజమండ్రి: రాజధాని మార్పును విశాఖ ప్రజలు కోరుకోరు అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. అమరావతి ప్రజల పొట్టకొట్టి.. మా పొట్టలు నింపాలని విశాఖ ప్రజలు అనుకోరు. పులివెందుల రౌడీలను ఓడించిన ఘనత విశాఖ ప్రజలది. విశాఖ ప్రజలపై వైసీపీ నేతలు లేని ప్రేమ చూపుతున్నారు. ప్రజావేదిక కూల్చివేతతో వైసీపీ విధ్వంసం ప్రారంభమైంది. జగన్‌ను చూస్తే కోడికత్తే గుర్తొస్తుంది. జీవితాలు నాశనమై పోయాయని ప్రజలు బాధపడుతున్నారు. అమరావతి కోసం భూమిని సేకరిస్తే... రియల్ ఎస్టేట్ అంటున్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి మేం రైతులకు భరోసా కల్పించాం. జగన్ వచ్చి ఆ భూములను అమ్ముకోకూడదంటున్నారు. నా వయసు గురించి మాట్లాడారు. 151 మందిని ఒకేసారి డీల్ చేయగలనని వారికి చెప్పా. నా వయసు 60 కావొచ్చు... 25 ఏళ్ల కుర్రాడిలానే ఆలోచిస్తా. అమరావతిలో జోలె పడితే రూ.3.80లక్షలు వచ్చాయి అన్నారు. అమరావతిపై అందరి దేవుళ్ల ఆశీర్వాదాలు ఉన్నాయి. అమరావతిని కదపడం ఎవరితరం కాదు. ఎన్ని అరెస్ట్‌లు చేసినా ఆందోళనలు ఆగవు. రెండేళ్ల తర్వాత డీజీపీ గౌతమ్ సవాంగ్ ఇక్కడ ఉండరు. శారీరకంగా బాధపెట్టొచ్చు, ఆర్థికంగా ఇబ్బంది పెట్టవచ్చు.. మా సంకల్పాన్ని మీరు దెబ్బతీయలేరు. అరెస్టులతో ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. అమరావతి ప్రజలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ తుగ్లక్ సీఎం మాటను ఎవరూ వినొద్దు అని పిలుపునిచ్చారు.

జై అమరావతి నినాదాలతో చంద్రబాబు రాజమండ్రి ర్యాలీని ముగించారు. అమరావతి నిలవాలి, అమరావతి గెలవాలి అంటూ నినాదాలు చేశారు. జై అమరావతి, మనందరి రాజధాని అమరావతి అంటూ రాజమండ్రి జనం ప్రతి నినాదాలు చేశారు.

# జమ్మూ-కశ్మీరులో 26 మందిపై ఆంక్షల తొలగింపు

శ్రీనగర్ : జమ్మూ-కశ్మీరులో నిర్బంధంలో ఉన్నవారికి నెమ్మదిగా ఉపశమనం లభిస్తోంది. ప్రజా భద్రత చట్టం ప్రకారం వివిధ జైళ్లలో నిర్బంధంలో ఉన్న 26 మందిపై ఆంక్షలను నూతన కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగం ఉపసంహరించింది.

జమ్మూ-కశ్మీరులో పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్నాయనడానికి ఈ పరిణామం ఓ సంకేతంగా చెప్పవచ్చు. ఆగస్టు 5న జమ్మూ-కశ్మీరుకు ప్రత్యేక హోదాను రద్దు చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం విభజించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ముఖ్యమైన రాజకీయ నాయకులను గృహ నిర్బంధంలో ఉంచారు. అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ప్రజా భద్రత చట్టాన్ని ప్రయోగించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
### పాయకరావుపేట ఎమ్మెల్యే బాబురావు

కోటవురట్ల: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబురావు అన్నారు. శుక్రవారం కోటవురట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల 46వవార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని అందిపుచ్చుకోవాలంటే క్రమశిక్షణ కలిగిఉండాలన్నారు. భవిష్యత్‌ను ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు.

రానున్న నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాధరావు, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ పాడిరైతులకు బ్యాంక్ రుణాలు
### మేనేజర్ కూండ్రపు శేషు

అచ్యుతాపురం : సెజ్ కాలనీలో నాయనమ్మపాలెం గ్రామంకు చెందిన ఆరుగురు పాడిరైతులకు ఒకొక్కరికి 50 వేలు చొప్పున హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు ఆధ్వర్యంలో దారభోగాపురం ఏపిజివిబి మేనేజర్ శుక్రవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ హెరిటేజ్ పాడిరైతులకు అతి తక్కువ వడ్డీకి బ్యాంక్ ల నుండి రుణాలు అందిస్తున్నామన్నారు . అనంతరం ఆయన ఆ గ్రామంనకు చెందిన 82 మంది పాడిరైతులకు రూ. 5.25 లక్షల సంక్రాంతి బోనస్ ను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సి హెచ్ శ్రీనివాస్ , ఆర్ అప్పలనాయుడు ,ఆర్ ప్రసాద్ , రాజు , నరసింగరావు తదితర పాడిరైతులు ఉన్నారు .

# సత్యదేవుడ్ని దర్శించిన ప్రభుత్వ పథకాల హామీల కమిటీ సభ్యులు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హామీల కమిటీల చైర్మెన్ తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే కొట్టు.సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు రాజంపేట ఎమ్మెల్యే మేడా.మల్లికార్జున రెడ్డి,దెందులూరు ఎమ్మెల్యే కొఠారి.అబ్బయ్య చౌదరి,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ మర్యాదలతో ఈవో వి.త్రినాధరావు,పిఆర్వో కొండలరావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వీరికి వెద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. అనంతరం ఈవో త్రినాధరావు వీరికి శ్రీ స్వామివారి ప్రసాదమును, స్వామివారి చిత్ర పటమును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ అనకాపల్లి. ప్రసాద్,గొల్లు. సత్యనారాయణ, ఎస్పై మురళీమోహన్,ఆర్డి భాస్కర ప్రసాద్,డీసీసీబీ డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా మరియు స్థానిక వైసీపీ నేతలు మార్నీడి.వరహాలు, కొండపల్లి.అప్పారావు,దడాల.సతీష్,గుల్లా.దాసు,కొల్లు.చిన్న,తాటిపాక.కృష్ణ,ఆర్లి.సూరిబాబు,అల్లాడ.సూరిబాబు, బొబ్బిలి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రేష్ఠ విద్యాభవన్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామ శివారున బెడపూడి గ్రామం నందు గల శ్రేష్ఠ విద్యాభవన్ నందు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హామీల కమిటీల చైర్మెన్ తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే కొట్టు. సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు రాజంపేట ఎమ్మెల్యే మేడా.మల్లికార్జున రెడ్డి,దెందులూరు ఎమ్మెల్యే కొఠారి. అబ్బయ్య చౌదరి హాజరైనారు.శ్రేష్ఠ విద్యాభవన్ విద్యార్థులు వివిధ వేషధారణలతో అనగా హరిదాసు,గంగిరెడ్లు, బుడబుక్క లు,రైతులు తదితర వేషధారణలతో అక్కడ ఉన్న వారిని ఆకట్టుకున్నారు.

తెలుగింటి సాంప్రదాయం ఉట్టి పడేలా విద్యార్థులు చేసిన డాన్సులు ఆకట్టుకున్నాయి.పాఠశాల ఆవరణలో రంగ వల్లికలు,గొబ్బెమ్మలు,పాడి కుండలు,చెరకు గడలు మధ్యలో ఉంచి భోగి మంటను వేసారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠ విద్యాభవన్ చైర్మెన్ గునిమానికల.వెంకట్రాజు,డైరెక్టర్ రమేష్,ప్రిన్సిపల్ సూరిబాబు,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్,అచ్యుత్ మణికంఠ,పాఠశాల ఉపాధ్యాయులు,అతిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ మహిళలచే నగర సంకీర్తన

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో బ్రాహ్మణ మహిళలచే ధనుర్మాసం సందర్భముగా లోక కళ్యాణార్థం,సనాతన హైందవ ధర్మ ప్రచార విస్త్రృతికి ప్రతీరోజు వేకువజామున నగర సంకీర్తన చేపట్టుతున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం అన్నవరం సుబ్బరాయపురం సాయిబాబా గుడి దగ్గర నుండి భజన బృందంగా ఏర్పడి హరినామ స్మరణతో గ్రామ పుర వీధుల్లో మేళ,తాళాలు,భజన, కీర్తనలతో వారి భక్తిని చాటుకున్నారు.

వీరు కొండ దిగువన శ్రీ స్వామివారి తొలి పావంచాల వద్దకు చేరుకుని హారతి ఇచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భల్లమూడి.భాస్కరం,మంత.దుర్గ మరియు బ్రహ్మణ లలితా పారాయణ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహ దీక్షలు ముగింపు సందర్భంగా శోభాయాత్ర మరియు తిరు కల్యాణోత్సవం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి దీక్షలు నేటితో ముగియనుండడంతో సుదూర ప్రాంతాలనుండి నృసింహస్వాములు ఇరుముడులతో కాలినడకన సింహగిరి కి చేరుకోవడం తో సింహాచలం చుట్టు పక్కల పరిసరాలు నృసింహ స్వాములతో నృసింహ నామస్మరణ తో మారు మ్రోగిపోయింది సింహాచలం దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై గోపాలపట్నం నుండి సింహాచలం తొలిపావంచ వరకు స్వామి వారిని ప్రచారరథంలో శోభాయాత్ర నిర్వహించి అనంతరం తొలిపావంచా వద్ద భారీ ఎత్తున నిర్మించిన కళ్యాణ వేదికపై తిరు కల్యాణోత్సవం నిర్వహించారు. దీక్షా పరులుతో పాటుగా వారి కుటుంబ సభ్యులు హాజరై తిలకించారు ఈ కార్యక్రమం సింహాచలం దేవస్థానం సహకారంతో సింహాద్రి మఠం ఆధ్వర్యంలో గురుస్వామి సురేంద్ర పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ యెత్తున నృసింహ స్వామిలు సాధారణ భక్తులు పాల్గొన్నారు

# వారసత్వ చట్టం అవగాహనకై కృషి

విశాఖపట్నం: జనజాగరణ కోసం గృహ సంపర్క్ అభియాన్...ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సాయి పత్రం 17 వ వార్డు లో నిర్వహిస్తున్న వార్డు బి జే పి అధ్యక్షులు కదిరి రాము. వార్డు ఉపాధ్యక్షులు ఎం రాజేస్వరరావు, కదిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి రాధా కృష్ణ, కార్యదర్శి పిల్ల పావని, బూత్ కమిటీ అధ్యక్షులు తెడ్డు శ్రీనివాస్, కె ధనలక్ష్మి, కె సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఏ ఏ పై అవగాహన చేయడంతో పాటు, కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కదిరి రాము మాట్లాడుతూ, సి ఏ ఏ కు మద్దతుగా నిలవడం 137కోట్ల భారతీయుల భాద్యత అని, ఈ దేశ సార్వభౌ మత్వానికి, సి ఏ ఏ శరణ్యమని పిలుపు నిచ్చారు. సి ఏ ఏ పై జరుగుతోన్న గ్లోబెల్స్ ను త్రిప్పి కొట్టాలన్నారు. నిజం నిలకడ మీద నిలుస్తుందని, అంతవరకూ స్ఫూర్తితో వ్యవహరిస్తూ, ప్రజల్లోకి సిఏఏ నిజాలను, వాస్తవాలను, తీసుకొని వెళ్ళవలసిన విధి, మన అందరి పైన ఉందని అభిప్రాయ పడ్డారు.సి ఏ ఏ పై వార్డు లో మంచి స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు అభినందన

విశాఖపట్నం: ఎన్.టి.ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులైన డాక్టర్ పి.శ్యామ్ ప్రసాద్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య విద్య రంగాన్ని బలోపేతం చేయాలని, నైతికత, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా పనిచేయాలని కోరారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి. నరసింహమూర్తి, ఆధ్వర్యంలో ముత్య. సత్యనారాయణ, చల్లపల్లి.ప్రసాద్ శర్మ,ముత్య. వెంకట్రావు, దేవులపల్లి.ప్రసాద్, కొంపెల్ల.మూర్తి, కూచిబొట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ అనకాపల్లి. ప్రసాద్,ఆలయ సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు అందజేశారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరిస్తాం
### దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం: విశాఖ దక్షిణంలి నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల తక్షణమే పరిష్కరించాలనే దృఢ నిశ్చయంతో ఏర్పాటు చేసిన " ప్రజా దర్బార్ " , నేటి ప్రభుత్వం పరిపాలన విఫలం కావడంతో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయిన కారణంగా ప్రతీ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించాలని దృఢ సంకల్పంతో శుక్రవారం ఉదయం నుండి 29వార్డ్ ఎన్టీఆర్ విగ్రహం , మనోరమ థియేటర్ దగ్గర ప్రజా దర్బార్ నిర్వహించటం జరిగింది. ఈ ప్రోగ్రాంలో 28వార్డ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, చక్రవర్తి, గద్ధిపల్లి అప్పన్న, కోదండ, గనగళ్ల సత్య, రాజు, రాంబాబు, మాణిక్యం, సూర్యం, నారాయణ, రామ్ కుమార్, యెల్లాజి, బొడ్డు సత్తిరాజు, రాము, రామలక్ష్మి, జాగారపు చిన్న, కీర్తి ప్రసాద్, అప్పల రాజు, బంగార్రాజు, నాగళ్ల నాగేశ్వర రావు, జాఫరుల్లాహ, వినయ్, సంతోష్, , పైడి రాజు, చింతకాయల వాసు , తదితరులు పాల్గొన్నారు. ఇళ్ల కోసం బ్యాంక్ డి.డి. కట్టిన వారు మరియు పట్టాలు ఇచ్చిన వారందరికి ముందస్తు ఇళ్ళు మంజూరు చేయాలని ప్రజలు కోరడం జరిగింది. కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని ప్రజలు కోరడం జరిగింది.

## 24 నుంచి ఆంగ్ల భాష సదస్సు

విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణలో ఈ నెల 24,25 తేదీలలో రెండు రోజుల ఆంగ్ల భాష సద్సు రీ సెర్చింగ్ ఇంగ్లీష్ స్టడీస్‌ను నిర్వహిస్తున్నట్లు సదస్సు నిర్వహాకులు డాక్టర్ రామ నాగ హనుమాన్ తెలిపారు.

విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు సదస్సు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

ఆసక్తి కలిగిన వారు సత్వరం తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 9963152999, 9603168881 నంబర్లలో సంప్రదించాలి.

# నదిలో పడిన యూపీ కాంగ్రెస్ చీఫ్, కాపాడిన ప్రియాంక గాంధీ

లక్నో : పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో హింసాత్మక సంఘటనల బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఉత్తర ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె పంచ గంగ ఘాట్‌కు వెళ్ళేందుకు గంగా నదిపై పడవలో ప్రయాణించారు ఆమెతోపాటు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ సింగ్ లల్లూ కూడా ప్రయాణించారు.

ఆ పడవ సామర్థ్యానికి మించి ఇతర కాంగ్రెస్ నేతలు కూడా కూర్చున్నారు.

కొంత దూరం ప్రయాణించిన తర్వాత ఆ పడవ ఓ వైపు ఒరిగింది. వెంటనే అజయ్ సింగ్ నదిలో పడిపోయారు. అప్రమత్తంగా ఉన్న ప్రియాంక గాంధీ ఆయనకు చేయూతనిచ్చారు. ఆమెతోపాటు మరికొందరు నేతలు కూడా కలిసి, ఆయనను పడవలోకి మళ్ళీ తీసుకురాగలిగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో హింసా కాండ బాధితులను ప్రియాంక గాంధీ కలిశారు. వీరిలో సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా ఉన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఆమె జైపూర్ వెళ్లేందుకు బయల్దేరారు.

# వామపక్షాల విధ్వంసమే అని తేలిపోయింది : ప్రకాశ్ జవదేకర్

న్యూఢిల్లీ : ఢిల్లీ జేఎన్‌యూ హింసాకాండలో విద్యార్థి నేత ఆయుషీ ఘోష్‌తో పాటు మరో ఎనిమిది విద్యార్థులు పాల్గొన్నారన్న పోలీసు ప్రకటనపై కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ స్పందించారు. దాడి జరిగినప్పటి నుంచి బీజేపీని, ఏబీవీపీని ఉద్దేశపూర్వకంగా నిందిస్తున్నారు. అది ఎంతమాత్రం నిజం కాదని తేలిపోయింది. ముందస్తు వ్యూహం ప్రకారం వామపక్ష సంఘాలు సృష్టించిన విధ్వంసమిది. సీసీ టీవీలను, సర్వర్‌లను వారు ధ్వంసం చేశారు అని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జేఎన్‌యూ ఢిల్లీ క్యాంపస్ హింసపై శుక్రవారం ఢిల్లీ పోలీసులు సంచలన ప్రకటన చేశారు. ఈ ఘటనలో జేఎన్‌యూ విద్యార్థి నేత ఆయుషీ ఘోష్‌తో పాటు మరో తొమ్మిది మంది విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారని స్పష్టమైన ఆధారాలతో నిరూపించారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖలో రాజధాని అవసరం

## - ప్రభుత్వ విప్ బూడి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
## - రాజధానికి మద్దతుగా హోరెత్తిన నినాదాలు
## - వేయికి పైగా బైకులతో దద్దరిల్లిన దేవరాపల్లి

దేవరాపల్లి : ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే విశాఖపట్నంలో కార్యనిర్వహణ రాజధాని అవసరమని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటుకు స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే బూడి ఆధ్వర్యంలో శుక్రవారం దేవరాపల్లి మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ద్రోణం రాజు ఆడిటోరియం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ కాశీపురం, చిననందిపల్లి, పెదనందిపల్లి, ఎం. అలమండ లోని గవరపాలెం వరకు సాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాలుగా గుర్తింపు పొందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు అభివృద్ధి పరిపాలన రాజధాని ఏర్పాటు ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాంతాలు ఎప్పటికి అభివృద్ధి చెందకుండా పోతున్నాయన్న ఆలోచనతో ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు, రాజకీయాలకు అతీతంగా స్వాగతిస్తున్నారన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పడితే పరిశ్రమలు, రోడ్లు, రవాణా వ్యవస్థలు మెరుగుపడతాయన్నారు. రాజధానికి అనువుగా విశాఖపట్నంలో వనరులు అన్ని ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా అమరావతి రాజధాని పేరుతో రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి, ఇపుడు వాటికీ లాభాపేక్ష లేకపోవడం, ఆర్థికంగా చితికిపోతామేమోనని, మతిభ్రమిచ్చి చంద్రబాబు వాట్లాడుతున్నాంని విమర్శించారు.రాజకీయ కుట్రలో భాగంగా ఆ ప్రాంత ప్రజలను, రైతులను ఉసిగొల్పి నాటకాలాడుతున్నారని ఆరోపించారు.

అమరావతి రైతులకు గతంలో సి ఎం. జగన్ ఇచ్చిన హామీలకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మూడు రాజధానులు ముద్దు - జై విశాఖ అంటూ హర్షతిరేకద్వానాలతో, సి ఎం. జగన్ కు అఖండ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు వెయ్యకు పైగా బైకులతో ర్యాలీ నిర్వహించడంతో మండల కేంద్రం దేవరాపల్లి దద్దరిల్లింది. అంతకు ముందు డా అంబేద్కర్ విగ్రహానికి బూడి తదితరులు పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి, కె. కోటపాడు, చీడికాడ, మాడుగుల మండలాల నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, బూరె బాబురావు, యెర్రా అప్పారావు, జానికిరామ్, సుంకర శ్రీను, రెడ్డి జగన్మోహన్, వంటకు అప్పాజీ, బొడ్డు తతియబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన సంక్రాంతి సంబరాలు

దేవరాపల్లి : పండగ సెలవులను పురస్కరించుకొని స్థానిక సరస్వతి యు పి స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.

స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉల్లి పరశురామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గులు వేసి, గొబ్బమ్మలు పెట్టి భారీగా భోగి మంటను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా గడపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లసంగా గడిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది జి. సుశీల, పి శైలజ, కె. శ్రావణి, ఎం. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ పరమాత్మపై ప్రత్యేక నృత్య ప్రదర్శన

విశాఖపట్నం: గురజాడ కళాక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచనాలను పురస్కరించుకొని విశాఖపట్నంలో ప్రసిద్ధినొందిన శ్రీ.సిద్ధేంద్రయోగి కళా నిలయం విద్యార్థులచే క్రిష్ణపరమాత్మ పై వివిధ రూపాలతో కూచిపూడి నృత్య ప్రదర్శన 10-01-2020 సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ప్రదర్శితమవుతుందని నిర్వాహకులు తెలియచేశారు.

ఇవాళ జరిగిన శ్రీ.శర్మ గారి ప్రవచనంలో గోవింద నామానికి గల వివిధ అర్థాలను సవివరంగా వివరించారు, ఆదివారం జరగబోయే సామవేదం షణ్ముఖ శర్మ వారి మాటకు గరిమెళ్ల బాలక్రిష్ణ ప్రసాద్ గారి పాట శివపదం కార్యక్రమ వివరాలను కూడా విడుదలచేసారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

కంచరపాలెం: జీవీఎంసీ 40వ వార్డులోని పార్వతీనగర్ లో గల అన్నా ప్లే స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు చిన్నారులతో శుక్రవారం ఉదయం ఘనంగా జరి గాయి. ముద్దులోలికే బాలలు హరిదాస్ వేషధారణలో అక్కడివారిని కను విందు చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వాహకులు చిన్నారులచే ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అలాగే పతంగులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అన్ని వర్గాల వారికి చెందినదని, ముఖ్యంగా వ్యవసాయ రైతు లకు అత్యంత ప్రాముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షహరత్ బీబీ, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆకస్మిక పర్యటన

అనంతగిరి: మండలంలో రాయవలస కంభం వలస, పెంపుడు వలస మేడ పర్తి, గ్రామాలలో అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ,సుధాకర్, పర్యటించి గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా సందర్శించారు గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ప్రధానంగా గ్రామాలలో నాటుసారా తయారు చేయడం గాని అమ్మడం గాని చేయకూడదని గ్రామంలో ఉన్న యువకులు చదువులపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు గంజాయి నాటు సారాయి బారినపడి గిరిజన ప్రాంతంలో అనేక మంది గిరిజనయువత తప్పు త్రోవ పడుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని మీ విలువైన జీవితాలను మీ తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చి పెట్టాలని మీ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవాలని ఈబాధ్యత యువకులు పైనే ఉందని ఆయన అన్నారు.

# ముద్దాయిలకు శిక్ష

అనంతగిరి: అనంతగిరి, మండలంలో గల పెద్ద బిడ్డ పంచాయతీలో గతంలో రెండు వర్గాల మధ్య భూ తగాదాల వలన కొట్లాట నేపథ్యంలోఅప్పటి అనంతగిరి పోలీస్ వారు హత్యాయత్నంకేసు నమోదు చేయగా , ఈదిగువ ముద్దాయిలకు 1, గార సింహాచలం 2 గార దేవుడు 3 జోగి కొండప్ప 4 జోగి రాములు 5 జోగి గాసన్న, పై అయిదగురకు చోడవరం సబ్ కోర్టు జడ్జి ఒక సంవత్సరం జైలు శిక్ష ఒక్కొక్కరికివెయ్యి రుపాయలు చొప్పున జరీమాన విదించినట్లు అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ సుధాకర్ తెలిపారు.

# ఏపిలో మూడు రాజధానులకు మద్దత్తుగా చోడవరంలో భారీ ర్యాలీ

చోడవరం: నవ్యాంధ్రలో మూడు రాజధానులకు మద్దత్తుగా చోడవరం పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఇచ్చిన పిలుపు మేరకు నియోజక వర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన వై.సి.పీ నాయకులతో పాటు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొని తమ మద్దత్తు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి అనుకూలంగా ఒక రాజధాని వద్దు, మూడు రాజధానులు ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రభుత్వం నిర్ణయం హర్షనీయమన్నారు. ఉత్తరాంధ్రా అభివృద్ధి పథంలో నడిచేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వై.సీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మారిశెట్టి శ్రీకాంత్, శరగడం సిమ్మునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లాడ భవానీ,మూడెడ్ల శంకర్‌రావు, సూరిశెట్టి నాగ దుర్గ గోవింద, జ్యోతుల రమేష్, ఓరుగంటి నెహ్రూ,గూనూరు రామకృష్ణ, ఆబోతుల శ్రీనివాసరావు, బొగ్గు శ్యామల, శరగడం రామకృష్ణ, మళ్ళ శ్రీను,ఎన్.దేముడు,సకలా సూరిబాబు,మొల్లి సోమునాయుడు, మొల్లి ప్రసాదు,పిల్లల గోవింద,దుస్సు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**మండలస్థాయి పోటీల విజేతలతో రిసోర్సు ఉపాధ్యాయులు బి.ఏ.రాజు**

చోడవరంలో ఉత్సాహంగా ముగిసిన మండల స్థాయి స్పెషల్ ఒలింపిక్ క్రీడా పోటీలు

చోడవరం-పట్టణంలోని స్థానిక భవితా కేంద్రంలో గురువారం నుండి ప్రారంభమైన మండల స్థాయి స్పెషల్ ఒలింపిక్ పోటీలు శు క్రవారంతో ఘనంగా ముగిశాయి.రీసోర్సు ఉపాధ్యాయులు భీశెట్టి అప్పలరాజు, సరస్వతీదేవి ఆధ్వర్యంలో జరిగిన బొస్సీ, ఫుట్బాల్, రన్నింగ్, బ్రాడ్ జంప్,హైజంప్, సీనియర్, జూనియర్ విభాగాలలో బాస్కెట్ బాల్ పోటీలలో దివ్యాంగ బాలలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి మండలం నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జిల్లా స్థాయి పోటీలకు సాలాపు కుమారి, దాసరి లోకేష్, ఆరిపాక శరత్, దేసెట్టి రేష్మా, వంకా మాధవి, కిల్లి అంజలి, దూది యశోద, ఆకాశపు భార్గవిలు ఎంపికైనట్లు కోచ్ బి.ఏ.రాజు తెలిపారు.

అనంతగిరి, అరకు లోయ నియోజకవర్గం, ఓపిజిఆర్ వ్యవస్థాపకులు చెండా ఏలియా మాస్టర్ ను పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హుకుంపేట మండలం తడి గిరి పంచాయతీ అదే గ్రామానికి చెందిన చండా ఏలియా భార్య అయినా భీమేశ్వరి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్.

# ఐఎన్‌టిఎస్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విజయభేరి

నర్సీపట్నం: ప్రతిష్టాత్మకంగా ఇండియన్ నేషనల్ టాలెంట్ సేర్చ్ ఒలంపియాడ్‌లో నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు మరోసారి విజయదుందిభి మ్రోగించారు. గత నవంబరు 28న జరిగిన ఈ ఒలంపియాడ్ ప్రథమ స్థాయి పరీక్షల్లో హాజరైన విద్యార్థులలో అధిక సంఖ్యలో ఉత్తీర్ణులై ఫిబ్రవరి 2న జరగబోయే ద్వితీయ స్థాయి పరీక్షకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణ మూర్తి తెలియజేశారు. ద్వితీయ స్థాయి పరీక్షకు 57 మంది గణితం, 35 మంది సైన్సు, 40 మంది జికె, 33 మంది ఇంగ్లీషు, 18 మంది అప్టిట్యూడ్ విభాగాలకు గాను ఎంపికయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, ఎజిఎం సురేష్‌లు విద్యార్థులను అభినందించారు. ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ కె.రమేష్, గౌరీపార్వతి మాట్లాడుతూ ప్రత్యేకంగా రూపొందించిన టెక్నో సిలబస్, అంకిత భావం గల ఉపాధ్యాయుల కృషి వల్ల ప్రతీ ఏటా తమ పాఠశాల విద్యార్థులు అన్ని రకాల ఒలంపియాడ్‌లలో ఉత్తమ ప్రతిభ చూపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ నాగమైథిలి, డీన్ నారాయణరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విత్తనపు పొట్టెళ్ల ప్రదర్శన విజయవంతం

నర్సీపట్నం: నర్సీపట్నం మార్కెట్ యార్డులో శుక్రవారం రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సీపట్నం నియోజకవర్గ విత్తనపు పొట్టెళ్ల ప్రదర్శన కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి పోటీలు ఈ ప్రాంతంలో నిర్వహించడం మంచి విషయమన్నారు. వైయస్సార్ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన పొట్టెళ్ల ప్రదర్శన పోటీల్లో మొదటి బహుమతి గొలుగొండ మండలం గుండుపాల గ్రామానికి చెందిన గొర్రెల పెంపకందారుడు గుమ్మడు నూకరాజు, రెండవ బహుమతి గుండపాల గ్రామానికి చెందిన పల్లా రాజుబాబు, మూడవ బహుమతి నాతవరం మండలం చినగొలుగొండపేట గ్రామానికి చెందిన బందం లోవరాజు బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ పశు వైద్యాధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయాల ద్వారా పారదర్శక పాలన

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం: సచివాలయాల ద్వారా పారదర్శక పాలన సాధ్యమౌతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని పరిధిలో 13 వార్డు సచివాలయాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలకు పారదర్శక పాలన అందుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే అర్హులకు చేరుతాయన్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడేవారని, అలాంటి కష్టాలు ప్రజలు పడకుండా సచివాలయాల ద్వారా సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సేవా భావంతో ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, వైసిపి మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దు

## నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు

గొలుగొండ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు హెచ్చరించారు.

గుండుపాల పంచాయతీలో గొలుగొండ ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనవసర గొడవలకు పోవద్దన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణరావుతో పాటు గ్రామ నాయకులు జాగు రామకృష్ణ, కె.సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## భరణికంలో ఉచితనట్టల నివారణ మందులు పంపిణీ

పరవాడ:పరవాడ మండలం భరణికం పంచాయతీ లో గొర్రెలు ,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు.ఈ నట్టన నివారణ మందులు వలన గొర్రెలు, మేకలు ఆరోగ్యకరంగా ఉంటాయని లంకెలపలెం పశు వైద్యాధికారి పి.స్వామినాయుడు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వై యస్ ఆర్ పార్టీ యువజన అధ్యక్షులు పెదిశెట్టి శేఖర్ ,ఎహెచ్ ఎ అసిస్టెంట్ ఎం ఎం. లక్ష్మణ్ తథితర్లు పాల్గొన్నారు.

## ఎల్ఈడి బల్బులు వాడుకోవాలి

గొలుగొండ: జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీడిగుమ్మల విద్యార్థుల ఆధ్వర్యంలో 100 గడపలకు ఎల్ఈడి బల్బులు అనే నినాదంతో జగనన్న అమ్మఒడి ప్రారంభోత్సవ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్.గిరిబాబు, పాఠశాల కమిటీ చైర్ పర్శన్ ఆవుగడ్డ నూకరత్నం చేతుల మీదుగా ఎల్ఈడీ బల్బుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ పొదుపు దినోత్సవం సందర్భంగా విద్యుత్‌ని ఆదా చేయడానికి ఇంటింటికి సర్వే చేసి ఎల్ఈడి బల్బులు వినియోగించని ఇళ్లను గుర్తించడం జరిగింది. వారికి మార్కెట్లో 100 రూపాయలు విలువ చేసే ఎల్ఈడి బల్బు దాతల సహాయంతో 50 రూపాయలకు అందజేయడం జరిగింది. జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు గుర్తించిన ప్రతి ఇంటికి వెళ్లి ఒక్కొక్క ఎల్ఈడి బల్బులు అమర్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ రెడ్ క్రాస్ నాయకుడు మణికంఠ, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ఎవి.రాజగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిఎస్ నాగేంద్ర పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల టీడీపీ విజయానికి కృషి చేయాలి

గొలుగొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ క్యాడర్ శక్తివంచన లేకుండా కృషి చేస్తే జెండా ఎగరడం ఖాయమన్నారు. 24 గ్రామ పంచాయతీల్లో టీడీపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా పని చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో మరలా జెండా ఎగురవేయవచ్చునన్నారు. మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్ మాట్లాడుతూ రిజర్వేషన్లు ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపికలో సమాలోచన ఉండాలన్నారు. మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికలో ఆయా పంచాయతీల నాయకులదే తుది నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు బెల్లపు కొండలరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, భీమిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొల్లు రాంబాబు, చిటికెల సాంబమూర్తి, మాజీ సర్పంచ్‌లు సుర్ల బాబ్జి, పారేపల్లి నాగేశ్వరరావు, గెడ్డం సత్యనారాయణ, కర్రి నాయుడు, కామిరెడ్డి రామన్న, నాయకులు అదపురెడ్డి గోపాలకృష్ణ, 24 పంచాయతీల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్బారాయుడుపాలెం ఘర్షణపై విచారణ చేయాలి

నర్సీపట్నం: సుబ్బారాయుడుపాలెం ఘర్షణపై విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి అయ్యన్న తనయులు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుబ్బారాయుడుపాలెం గ్రామానికి చెందిన పాము రాము, కామిరెడ్డి గోవింద్‌లపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడిలో బాధితుల నుంచి పడిపోయిన రూ.51వేల నగదు పోయిందని విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బాధితులపై దాడి చేయడమే కాకుండా తిరిగి తప్పుడు ఫిర్యాదు చేసి ఘటనను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై విచారణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ కార్యదర్శి గవిరెడ్డి రమణ, ధనిమిరెడ్డి మధు, పైల గోవింద్, రెడ్డి అప్పలనాయుడు, సుబ్బారాయుడుపాలెం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ బీమా అందజేత

నాతవరం: నాతవరం గ్రామానికి చెందిన ప్రగడ సూరిబాబు మృతి చెందటంతో ఆయన కుటుంబానికి వైయస్సార్ బీమా కింద తక్షణ సాయం రూ.5వేలను శుక్రవారం పిఎసిఎస్ అధ్యక్షులు కరకరాజు, ఏపిఎం మంగ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఏపిఎం మంగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ బీమా పథకంలో భాగంగా సూరిబాబు కుటుంబానికి రూ.2లక్షలు వర్తిస్తుందన్నారు. తక్షణ సాయం కింద రూ.5వేలను అందజేసినట్లు తెలిపారు. మిగతా సొమ్మును నామిని అకౌంట్‌లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర సత్య, వైసిపి నాయకులు చింతకాయల శ్రీను, పోలిరెడ్డి రాజు, వాలంటీర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

### నర్సీపట్నం మాజీ ఎంపిపి రమణమ్మ



నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని నర్సీపట్నం మాజీ ఎంపిపి సుకల రమణమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. అయినా ప్రస్తుత ప్రభుత్వం వాటిని నిలిపివేయడం అన్యాయమన్నారు. నర్సీపట్నం మండల పరిషత్ బిల్డింగ్‌ను గత ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బిల్డింగ్ నిర్మాణం నిమిత్తం రూ.1.10కోట్లు, ఫర్నిచర్‌కు రూ.30లక్షలు మంజూరు చేయించారని, జిఒ ప్రకారం ఫర్నీచర్, మండల పరిషత్ వద్ద మంచి గ్రీనరీగా అభివృద్ధి చేయడానికి అప్పట్లో నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ జిఒ ప్రకారంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రూ.220కోట్లతో సుజల స్రవంతి మంజూరు చేశారని, అలాగే పెద్దచెరువు అభివృద్ధి, వెంకటేశ్వరస్వామి గుడి నుంచి పెదబడ్డేపల్లి వెళ్లే రోడ్డు అభివృద్ధి, ధర్మసాగరం రోడ్డు అభివృద్ధి తదితర పనులు తక్షణమే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, గెడ్డం వీర్రాజు, మాజీ సర్పంచ్ మోపాడ ప్రకాశరావు, ఈర్లె రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పంపిణీ పనులను వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ శివశంకర్ లోతేటి

నర్సీపట్నం: ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ లోతేటి శివశంకర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తహశీలార్లు, ఎంపీడీవోలు, సర్వేయర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల స్థలాలను సిద్ధం చేయాలన్నారు.

ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు చేపట్టి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉగాది నాటికి అన్ని మండలాల్లోనూ ఇళ్ల స్థలాల పంపిణీకి సిద్ధం కావాలన్నారు. సేకరించిన ప్రభుత్వ భూములతో పాటు, అవసరం మేరకు ప్రైవేట్ భూముల అవసరం ఉంది కాబట్టి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరితగతిన అందజేయాలన్నారు. ఇళ్లస్థలాలు సేకరణతో పాటు లేఅవుట్ల పనులను త్వరగా ప్రారంభించి ఎప్పటికప్పుడు సంబంధిత నివేదికను ఆన్లైన్లో పొందుపరచాలి అన్నారు. భూసేకరణకు సంబంధించి ఆయా ప్రాంతాలలో ఇబ్బందులు ఎదురైతే శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసు వారి సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సేకరించిన స్థలాలలో భూమి చదును చేయడం పొదలు తొలగించడం, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు వంటి పనులను ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టాల్సి ఉందన్నారు. అదే విధంగా పెద్ద వృక్షాలు, తోటలు లాంటివి ఉన్నట్లయితే గృహ నిర్మాణ శాఖ వారి మంజూరు ఉత్తర్వులు తీసుకొని జెసిబిల ద్వారా ఆ చెట్లను తొలగించాల్సి ఉంటుందన్నారు. అనంతరం లేఅవుట్లను వేయాలన్నారు.

చేపట్టిన పనులకు సంబంధించి ఏరోజుకారోజు ఆన్‌లైన్‌లో నివేదికను పొందుపరచాలి అన్నారు. నర్సీపట్నం ఆర్‌డిఒ కె.లక్ష్మీశివజ్యోతి మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌కు సంబంధించి సుమారు 455.78 ఎకరాలు అవసరం ఉందన్నారు.

గ్రామీణ ప్రాంత మండలాల్లో 18,112 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. 222.05 ఎకరాలు ప్రభుత్వ భూమి, 55.54ఎకరాలు ప్రవేట్ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. నర్సీపట్నం మున్సిపల్ పరిధిలో 1994 మంది లబ్ధిదారులను గుర్తించామని 36.25 ఎకరాల ప్రైవేట్ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. సేకరించిన భూములలో లేఅవుట్ల ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి సందీప్, హౌసింగ్ పీడీ జయ రామాచారి, ఏడి సర్వే విజయ్ కుమార్, నర్సీపట్నం డివిజన్ తహసిల్దార్లు, ఎంపిడిఒలు, సర్వేయర్లు, హసింగ్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : స్వామి వివేకానంద 157వ జయంతి సందర్భంగా 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థిని , విద్యార్థులకు వ్యాసరచన పోటీలు యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వామి వివేకానంద జీవితం-యువత ఆదర్శం అనే అంశంపై నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 85మంది వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఈనెల12 వివేకానంద జయంతి రోజున స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో ప్రముఖుల చే బహుమతులు అందజేయనున్నట్లు యువభారత్ భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షణ 2020 అవగాహన

భీమునిపట్నం: స్వచ్ఛ సర్వేక్షణ 2020 కార్యక్రమంలో భాగంగా స్థానిక భీమిలి గంటస్థంబం ఏరియా మరియు మెయిన్ రోడ్ లలో శుక్రవారం ప్రస్తుతం జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ 2020 కార్యక్రమంలో బాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిహెచ్ గోవిందరావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ 2022 ప్రజల యొక్క భాగస్వామ్యం ఆవశ్యకత లు వివరించారు అదేవిధంగా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించడం మరియు ఇంటి వద్దనే సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మరుగుదొడ్ల వినియోగం తదితర విషయాల గురించి వివరించారు అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షణ 2020లో జీవీఎంసీ ని ప్రథమ స్థానంలో నిలుపుటకు ప్రజలందరినీ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత యాప్ డౌన్లోడ్ చేసుకుని సర్వే లో పాల్గొని సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు వార్డు వాలంటీర్లు జోనల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో ర్యాలీ

భీమునిపట్నం : అఖిల భారతీయ విద్యా పరిషత్ ఎబివిపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 157 జయంతి సందర్భంగా ఆనందపురం జంక్షన్ నుంచి నేల్తేరు లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వరకు 1000 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే బోర్డ్ మెంబర్,వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు కోరాడ లక్ష్మణ్ కమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కన్వీనర్ లొడ గల అచ్చిబాబు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరాడ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈవిధంగా ఉత్సవ ర్యాలీ కి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆయన గొప్ప మహోన్నతమైన వ్యక్తనీ భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలలు చాటిచెప్పిన వ్యక్తనీ తెలిపారు. ఆయన చరిత్ర ప్రతీ ఒక్కరికీ తెలుసుననీ,తెలియని వారికి చెప్పాలనీ అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జి రాజు,చిన్న రవి,చిన్న శ్రీను,రామకృష్ణ,శ్రీను,రవి, అప్పలరమణ, రాజేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ సేవా శిభిరం ముగింపు

బీమునిపట్నం: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్.ఎస్. విబాగం-2 ఆద్వర్యంలో భీమిలి మండలం గొల్లల తాళ్ళవలసలో ఎన్ ఎస్ ఎస్ సేవా శిభిరం ఆఖరి రోజు కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి ఎస్ హర నాథ్, పాల్గొనారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ సమాజసేవ చేయడం వలన ఎంతో అవశ్యకత ఉందో వాలంటీర్లు కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గ్లోరీ దయా కుమారి , వై సి పి సీనియర్ నాయుకులు యలమంచిలి సూర్య నారాయణ, ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం అధికారిని డాక్టర్ జి.నాగలక్ష్మమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్తేరు జ్యోతికి డాక్టరేట్ ప్రదానం

ఆంధ్ర విశ్వ కళాపరిషత్: ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ద్వారా ఏన్ అంక్వైరీ ఇన్ టు ది ట్రెండ్స్ అండ్ డిపార్ట్‌మెంట్స్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ వుమెన్ ఇన్ మోడర్న్ ఇండియాః ఏ హోలిస్టిక్ అండ్ ప్రాగ్మాటిక్ అప్రోచ్ అనే అంశంపై ప్రొ.. డాక్టర్ పేటేటి ప్రేమానందం మరియు ప్రొ.. దొమ్మేటి పుల్లారావు (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్) వారి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఏ.యూ. ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఇందుకు జ్యోతికి తమ విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, మిత్రులు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఇరువురు చిన్నారులకు ఎల్ఓసీల అందజేత

## యంపీ ఎంవివి సత్యనారాయణ

విశాఖ సిటీః కోక్లియర్ ఇంప్లాంట్‌కి సంబంధించి ఇరువురు చిన్నారులకు ప్రధాన మంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఎల్ఓసీ లను విశాఖ యంపీ ఎంవీవీ సత్యనారాయణ పార్టీ ఆఫీసులో అందజేశారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాండ్రేగుల వరహాల బాబు కుమారుడు కాండ్రేగుల జయదీప్‌నకు రూ.3 లక్షలు, పెదజాలరి పేటకు చెందిన ఉన్నా సతీశ్ కుమార్ కుమార్తె హర్షితకు రూ.2లక్షల 59 వేల 639 ఎల్ఓసీ లను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్థికంగా పరిపుష్టి లేని తమకు దన్నుగా నిలిచి, ఈ నగదు తమకు అందజేసేందుకు కృషిచేసిన విశాఖ యంపీ ఎంవీవీ సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ మాట్లాడుతూ తన పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్కరికీ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

## 19వ తేదీన జరగనున్న

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

- జిల్లాలో 4 లక్షల 47 వేలమంది బాలలు లక్ష్యం
- 3786 పల్స్ పోలియో బూత్‌ల ఏర్పాటు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్. తిరుపతిరావు

విశాఖపట్నం: ఈ నెల 9వ తేదీన జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. తిరుపతిరావు వివిధ శాఖల అధికారులను కోరారు. శుక్రవారం తమ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలియో క్రిములు ఉద్భవించే గొలుసును అరికట్టేందుకు దేశవ్యాప్తంగా జనవరి 9వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్, పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ, రవాణా , విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 47 వేల 264 మంది 5 సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉంటుందని గుర్తించామన్నారు. వీరిలో 1,92,816 మంది గ్రామీణ ప్రాంతంలో, 1,68,932 మంది నగర ప్రాంతంలో ఉండగా గిరిజన ప్రాంతంలో 85,516 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు సిద్ధం చేశామన్నారు. 3786 బూత్ లలో 799 గ్రామీణ ప్రాంతంలో 13 44 గిరిజన ప్రాంతంలో 643 కేంద్రాలు నగర ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. 144 మంది సిబ్బంది 379 మంది సూపర్వైజర్లు 53 36 మంది ఆశావర్కర్లు పని చేస్తారన్నారు 123 సంచార బూత్ లు ఏర్పాటు చేశామని తెలిపారు 168 బృందాలు 145 గోల్డ్ చైన్ యూనిట్లు పని చేస్తాయన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తో పాటుగా స్వచ్ఛంద సేవా సంస్థల వాలంటీర్లు ఆశా అంగన్వాడి కార్యకర్తలు ప్రతి బూత్ లో సహకారాలు అందిస్తారన్నారు. తగిన వసతి సౌకర్యం కల్పించేందుకు పట్టణాలలో మునిసిపల్, గ్రామాలలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు సహకరించేందుకు సంబంధిత అధికారులు ఆ దేశించవలసిందిగా కోరారు. ఆంధ్ర వైద్య కళాశాల, అవసరమైన నిపుణులను పంపించవలసిన దిగా జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్, కింగ్ జార్జి ఆసుపత్రి వారు సహకరించవలసిందిగా కోరారు. ఆర్టీసీ బస్సులలో బస్టాండ్‌లలో పల్స్ పోలియో నిర్వహించేందుకు అనుమతించాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఏ పథక సంచాలకులు వి విశ్వేశ్వరరావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు సీతా మహాలక్ష్మి, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.కే ఎల్ ఎస్ జి శాస్త్రి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా జీవన్ రాణి, విద్యాశాఖ సహాయ సంచాలకులు జ్యోతి కుమారి విద్యుత్ శాఖ ఈ ఈ రమణ మూర్తి, డాక్టర్ సూర్య నారాయణ, డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయ దోషుల ఉరిశిక్షను మీడియాలో ప్రదర్శించండి..

## కేంద్ర సమాచార శాఖను ఆశ్రయించిన ఎన్జీవో సంస్థ

న్యూఢిల్లీ: నిర్భయను దారుణంగా హత్యాచారం చేసిన దోషులకు ఈ నెల 22న కోర్టు ఉరిశిక్షను ఖరారు చేసిన విషయం తెలిసిందే. కాగా, నిర్భయను హత్యాచారం చేసిన దోషుల ఉరిశిక్ష దృశ్యాలను మీడియాలో ప్రదర్శించేందుకు అనుమతివ్వాలని ఎన్జీవో సంస్థ కేంద్ర సమాచార శాఖను కోరింది. దాదాపు 8 సంవత్సరాల క్రితం ఢిల్లీలో మెడిసిన్ చదువుతున్న బాలికను బస్సులో దారుణంగా రేప్ చేసి, తన శరీరాన్ని మొత్తం ఛిద్రం చేసిన ఆ క్రూర మృగాళ్ల మరణాన్ని యవత్ దేశ ప్రజలు చూడేలా మీడియాలో ఆ దృశ్యాలను ప్రసారం చేయాలని ఎన్జీవో కేంద్ర సమాచార శాఖను ఆశ్రయించింది. నిర్భయ మరణించిన 8 సంవత్సరాల అనంతరం దోషులకు కోర్టు ఉరిశిక్ష అమలు చేసింది. కాగా, దోషులకు ఉరిశిక్ష ఖరారు చేయడాన్ని నిర్భయ తల్లిదండ్రులు సహా యావత్ దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కశ్మీర్‌లో ఇంటర్నెట్‌పై అపరిమిత ఆంక్షలు సరికాదు

- ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు ఉంటే సమీక్షించాలి
- సుప్రీం స్పష్టీకరణ

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లో విధించిన ఆంక్షలపై దాఖలైన అన్ని పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. వారం రోజుల్లో కశ్మీర్‌లోని అన్ని ఆంక్షలను సమీక్షించాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. ఇంటర్నెట్‌పై అపరిమిత ఆంక్షలు సరికాదని పేర్కొంది. ఆంక్షలకు సంబంధించిన ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొంది. ఇంటర్నెట్ సేవలను శాశ్వతంగా నిలిపివేయడానికి అనుమతించం అని కోర్టు స్పష్టం చేసింది. ఇంటర్నెట్ సేవలు నిలిపివేసే ఉత్తర్వులు న్యాయ సమీక్షకు లోబడి ఉండాలని కోర్టు ఆదేశించింది. ఇంటర్నెట్ కలిగి ఉండటం భావప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగం అని చెప్పింది.

ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఈ-బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండాలి. ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు ఉంటే వారానికోసారి సమీక్షించాలి అని సూచించింది. కశ్మీర్ ఎన్నో దాడులను ఎదుర్కొంది అని తెలిపింది. ప్రజల స్వేచ్ఛ, మానవ హక్కుల పరిరక్షణపై భద్రతా అంశాలను పరిశీలించాం. ఇంటర్నెట్ ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయలేం. ఇటీవలి కాలంలో భావ ప్రకటనకు సాధనంగా ఇంటర్నెట్ మారింది. ఇంటర్నెట్‌పై అపరిమిత ఆంక్షలు సరికాదు. మానవ హక్కులు, స్వేచ్ఛా సమతుల్యం అయ్యేలా చూడటం న్యాయస్థానం పని అని కోర్టు స్పష్టం చేసింది.

# విశాఖను రాజధాని చేయాలంటూ ర్యాలీ

అనకాపల్లిః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖపట్నాన్ని రాజధాని చేయాలంటూ పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. రింగ్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయం నుండి స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ఎంపీ డాక్టర్ సత్యవతి ఆధ్వర్యంలో ఈ ర్యాలి నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుండి విజయరామరాజుపేట, అండర్ బ్రిడ్జ్ ముందుగా రామచంద్ర థియేటర్ మీదుగా నెహ్రూచౌక్‌కు ర్యాలీ సాగింది. జగన్మోహన్‌రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను చేతపట్టుకుని ర్యాలీలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు ఈసందర్భంగా జరిగిన సభలో డాక్టర్ సత్యవతి, అమర్‌నాథ్ దాడి రత్నాకర్, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, తదితరులు మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఎన్ని కుయ్యుక్తులు పన్నినా విశాఖాలో రాజదాని ఏర్పాటు తప్పదన్నారు. అమరావతి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు. రైతులను రెచ్చగొట్ట పబ్బం గడుపుకునేందుకు తెలుగుదేశంపార్టీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజలు తగిన గుణపాటం చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు, పొలమరశెట్టి మురళీ, నారపిన్ని చంద్రశేఖర్, కరణం కృష్ణ, మంత్రి సూరిబాబు, కోరుకొండ రాఘవ, చేబ్రోలు సతీష్, గైపూరి రాజు, పెద్దాడ రామశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీ విద్యానిలయంలో సంక్రాంతి సంబరాలు

## అలరించిన చిన్నారుల సాంప్రదాయ వేషధారణ

మాధవధారః మాధవధార ఉడా కాలనీలోగల ప్రముఖ విద్యాలయమైన శ్రీ గాయత్రీ విద్యా నిలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు విచిత్ర వేషధారణలో ఆహూతులను అలరించారు.హరిదాసు, రైతులు మరి వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకట్టు కున్నారు. భోగీకి ప్రతీకగా భోగిమంటలు వేసి, సంక్రాంతి ముగ్గులలో గొబ్బెమ్మలని పెట్టి చుట్టూ నృత్యాలతో అలరించారు.

సంక్రాంతి శోభ మిరుమిట్లు గొలిపేలా ప్రదర్శనలు నిర్వహించారు. భోగిమంటలు, రుచులూరించే సంక్రాంతి ప్రత్యేక వంటకాలు, కనుమ పండగను నిర్వహించనున్న గోమాత పశువుల పండగ తదితర ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సహా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సింగూరు లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి యువతకు పండగ సంప్రదాయాలు, విశేషాలు తెలియజెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూనే సాంప్రదాయ పరులుగా తీర్చిదిద్దడమే మా పాఠశాల ప్రధాన ధ్యేయమని, మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రస్తుత తరానికి చెందిన విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరికీ ఉందని, అందుకే శ్రీ గాయత్రి విద్యా నిలయం అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఆదినుంచే పండగ సాంప్రదాయాలను చాటిచెప్పాలని పాఠశాల ప్రిన్సిపాల్ హితవు పలికారు.

పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రమ్యశ్రీతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందిని, బాలల తల్లిదండ్రులను అభినందించారు. బాలలు, వారి తల్లిదండ్రులచే ఏర్పరచిన పల్లెవాతావరణం, భోగి పళ్లు, ఇతర సాంప్రదాయ వంటలు పరిసర ప్రాంతాల వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com